స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ కీలక ఘట్టానికి చేరుకుంది. ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయడానికి సోమవారమే చివరిరోజు. గడువు ముగియడానికి మరికొన్ని గంటలే మిగిలి ఉండడంతో భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అనుకున్న విధంగా సర్ ప్రక్రియ పూర్తవుతుందా? అని సర్వత్రా చర్చ కొనసాగుతోంది.

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 82 | సోమవారం, 10 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 82 | MONDAY, AUGUST 10, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

# వైభవంగా బోనాలు

- లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు, బోనం సమర్పించిన మంత్రులు పొన్నం, కొండా సురేఖ • పలు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. • భక్తులతో మమేకమై నృత్యం చేసిన మంత్రి పొన్నం • బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు.. • చివరి భక్తుడికీ దర్శనం కల్పించాం: మంత్రి పొన్నం







హైదరాబాద్, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):

ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు హైదరాబాద్ మహానగరంలో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. పాతబస్తీలోని లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. లాల్‌దర్వాజా ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. డప్పుల మోత, పోతరాజుల విన్యాసాలు, అమ్మవారి ఘటాల ఊరేగింపులు, భక్తుల జైజయధ్వానాలతో పాతబస్తీ ఆధ్యాత్మిక సందడితో మార్మోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాదాయ, పోలీసు, జీహెచ్ఎంసీ తదితర శాఖలు విస్తృత ఏర్పాట్లు చేశాయి.

## తెలంగాణ సంస్కృతికి బోనాలు ప్రతీక

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. వందల సంవత్సరాలుగా హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాలు కొనసాగుతున్నాయని, నిజాం పాలన కాలంలోనూ ఈ వేడుకలు నిర్వహించిన చరిత్ర ఉందని గుర్తుచేశారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాలతో ప్రారంభమైన ఉత్సవాలు బల్కంపేట రేణుకా ఎల్లమ్మ కల్యాణం, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి జాతర, లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాలతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని అమ్మవారిని మిగతా 2లో..



## పెద్ది యాదిలో..

# కేసీఆర్ కంట కన్నీరు

- పిల్లలను అక్కున చేర్చుకుని భావోద్వేగానికి గురైన బీఆర్ఎస్ అధినేత
- 'పెద్ది లేడని బాధపడకండి.. పెద్దన్నగా నేనున్నా' అంటూ కుటుంబానికి భరోసా
- పిల్లలకు రూ.2 కోట్లు, తల్లికి రూ.25 లక్షల ఆర్థిక సాయం

హైదరాబాద్ , ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):

దివంగత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చే క్రమంలో కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. పిల్లలను అక్కున చేర్చుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఆత్మీయుడిని కోల్పోయిన బాధతో కొద్దిసేపు మౌనంగా ఉండిపోయారు. ఎర్రవెల్లి నివాసం నుంచి నల్లబెల్లికి చేరుకున్న కేసీఆర్‌కు దారిపొడవునా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. "పెద్ది సుదర్శన్‌రెడ్డి అమర్ రహే", "జోహార్ పెద్ది సుదర్శన్‌రెడ్డి" అంటూ కార్యకర్తల నినాదాలతో నల్లబెల్లి పరిసరాలు మార్మోగాయి. పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటానికి కేసీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మిగతా 2లో..





## ఆదివాసీల హక్కుల రక్షణకు టీఆర్ఎస్ కట్టుబడి ఉంది

- జనాభా లెక్కల్లో ఆదివాసీల అస్తిత్వానికి ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి: కల్వకుంట్ల కవిత
- ఐటీడీఏల్లో అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు ఆదివాసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

2 లో..

## యూసీ బర్కీలో డిప్యూటీ సీఎం

# భట్టి విక్రమార్క పర్యటన

- పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు.. • తెలంగాణ స్వచ్ఛ ఇంధన భవిష్యత్ రోడ్‌మ్యాప్‌పై కీలక చర్చ
- తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దడంపై దృష్టి

హైదరాబాద్, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికా పర్యటనలో భాగంగా ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కీలోని గోల్డ్‌మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ పరిధిలోని ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో భారతదేశ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలతో పాటు తెలంగాణను స్వచ్ఛ ఇంధన రంగంలో ప్రపంచస్థాయి కేంద్రంగా తీర్చిదిద్దే భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. భారతదేశం 2030 నాటికి 500 గిగావాట్ల శిలాజేతర విద్యుత్ సామర్థ్యాన్ని సాధించేందుకు అవసరమైన వ్యూహాలు, స్వచ్ఛ ఇంధన సాంకేతికతల వ్యయం తగ్గుతున్న నేపథ్యంలో ఏర్పడుతున్న కొత్త అవకాశాలను సమావేశంలో పరిశీలించారు. గ్రిడ్ ఆధునీకరణ, పారిశ్రామిక కార్బన్ ఉద్గారాల తగ్గింపు, ఆధునిక బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థల అనుసంధానం, సమాన అవకాశాలతో కూడిన ఇంధన పరివర్తన వంటి కీలక అంశాలపై పరిశోధకులు, నిపుణులు, అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలోచనలు పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వినూత్న మిగతా 2లో..



## అమ్మవారి ఆశీస్సులతో

# తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

2 లో..

- హైదరాబాద్‌లో పలు బోనాల వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ • పలుచోట్ల అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు

## కళ్యాణలక్ష్మి చెక్కు ఇప్పిస్తానని

# రూ.10 వేలు వసూలు

- దళారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు..
- లబ్ధిదారులను మోసం చేస్తే కఠిన చర్యలు: మంత్రి జూపల్లి

హైదరాబాద్, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య):

కళ్యాణలక్ష్మి చెక్కు ఇప్పిస్తానంటూ ఓ లబ్ధిదారుడి నుంచి రూ.10 వేలు వసూలు చేసిన దళారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని వీపనగండ్ల మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటనపై మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. వీపనగండ్లలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి తదితర సంక్షేమ పథకాల చెక్కులను మంత్రి జూపల్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఓ లబ్ధిదారుడు తనకు కళ్యాణలక్ష్మి చెక్కు ఇప్పిస్తానని చెప్పి ఓ వ్యక్తి నుంచి రూ.10 వేలు తీసుకున్నాడని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి పోలీసులను పిలిపించి సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దళారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారులు దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. పథకాల పేరుతో పేదల నుంచి డబ్బులు వసూలు చేస్తూ మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా సంక్షేమ పథకం ఇప్పిస్తామంటూ డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు నేరుగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.



## ఆదివాసీల పోరాట చరిత్ర

# ఎంతో గొప్పది

- కొమరం భీమ్ ఆశయాల స్ఫూర్తితో ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం • భాష, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి • ఆదివాసీ యువత విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి • అశ్వారావుపేటలో కొమరం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

అశారావుపేట/హైదరాబాద్, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు కొమరం భీమ్ విగ్రహాన్ని మంత్రి సీతక్క ఆవిష్కరించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించగా పెద్ద సంఖ్యలో ఆదివాసీలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. 'జై ఆదివాసీ' నినాదాలతో అశ్వరావుపేట మారుమోగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, దేశ, రాష్ట్రంలోని ఆదివాసీ సోదర సోదరీమణులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివాసీలు ఈ దేశ మూలవాసులని, అడవులను, ప్రకృతిని కాపాడుతూ తరతరాలుగా పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషి ఆదర్శనీయమని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

## ఆదివాసుల చరిత్రంతా పోరాటాల చరిత్రే

ఆదివాసుల చరిత్ర అంతా హక్కులు, మిగతా 2లో..





# ఆదివాసీల హక్కుల రక్షణకు టీఆర్ఎస్ కట్టుబడి ఉంది

హైదరాబాద్, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):

ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తెలంగాణ రక్షణ సేన కట్టుబడి ఉందని ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ఆదివాసీ, బంజారా యోధులు కొమరం భీమ్, ఏకలవ్యుడు, టాను నాయక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీలు ఈ దేశ మూలవాసులని, ప్రపంచవ్యాప్తంగా మూలవాసులకు అన్యాయం జరిగిన చరిత్ర ఉందని కవిత అన్నారు. తమ భూమి, చెట్టు, నది, పర్వతాలను ఆదివాసీలు తల్లులుగా భావిస్తారని, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

### జనాభా లెక్కల్లో ప్రత్యేక కాలమ్ ఉండాలి

రాబోయే జనాభా లెక్కల్లో ఆదివాసీల అసలైన కులం, తెగ పేర్లను నమోదు చేసేందుకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. ప్రస్తుతం సరైన కుల, తెగ పేర్లు నమోదు కాకపోవడం వల్ల ఆదివాసీల అస్తిత్వానికి నష్టం జరుగుతోందని అన్నారు. ఆదివాసీల పేర్లు, వారి అసలైన తెగ గుర్తింపును జనాభా లెక్కల్లో నమోదు చేయించేలా తెలంగాణ రక్షణ సేన నాయకులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని సూచించారు.

### ఐటీడీఏల్లో ఆదివాసీలకే ప్రాధాన్యం

ఆదివాసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏల్లో అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు ఆదివాసీలకు ప్రాధాన్యం ఉండాలని కవిత అన్నారు. గిరిజన సహకార సంస్థల్లో పదవీ విరమణలు తప్ప కొత్త నియామకాలు జరగడం లేదని విమర్శించారు. ఆదివాసీలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్ కల్పించాలని, వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలకు ఎన్ని ఇబ్బందులు కలిగించారనే దానిపై కాకుండా వారికి ఎన్ని సౌకర్యాలు కల్పించామన్నదానిపై ప్రభుత్వాలు లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు.

### ఆదివాసీలకు న్యాయం చేయాలి

దేశంలోని పలు ప్రాంతాల్లో ఆదివాసీలు ఇప్పటికీ సమస్యలు ఎదుర్కొంటున్నారని కవిత అన్నారు. భూములు, వ్యవసాయం, వైద్యం, మౌలిక వసతులు వంటి అంశాల్లో వారికి న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల ఆరోగ్యం, విద్య, ఉపాధి, భూమి హక్కులపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ప్రతి ఆదివాసీ బిడ్డ రక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన ముందుంటుందని ఆమె స్పష్టం చేశారు.

### సింహవాహిని అమ్మవారిని దర్శించుకున్న కవిత

ఆషాఢ బోనాల సందర్భంగా లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారిని కల్వకుంట్ల కవిత దర్శించుకుని బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్తగా పార్టీ ఏర్పాటు చేసిన నేపథ్యంలో అమ్మవారి ఆశీర్వాదం కోసం వచ్చానని తెలిపారు. బోనాల ఏర్పాట్ల విషయంలో ప్రభుత్వం గత మూడేళ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కవిత ఆరోపించారు. ధ్వజస్తంభం, విగ్రహ పునఃప్రతిష్ఠ తదితర అంశాలపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. బోనం ఎత్తుకుని సింహవాహిని అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఆడబిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఆమె, అమ్మవారి దయతో వారి కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేనకు అమ్మవారి ఆశీస్సులు లభించాలని, ప్రజలకు సేవ చేసే శక్తి, సత్తువ కల్పించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

### వైరాలో డేవిడ్ రాజును పార్టీ నుంచి పక్కనపెట్టిన తెలంగాణ రక్షణ సేన

ఇదిలా ఉండగా, వైరా నియోజకవర్గంలో పార్టీతో అనుబంధంగా పనిచేస్తున్న జి. డేవిడ్ రాజు (జగదీశ్)పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయనను పార్టీ నుంచి పక్కన పెడుతున్నట్లు ఖమ్మం జిల్లా శాఖ ప్రకటించింది. వైరా నియోజకవర్గంలో పార్టీ తరఫున ఏ ఒక్క నాయకుడికీ ఎలాంటి అధికారిక పదవి ఇవ్వలేదని స్పష్టం చేసింది. ఇకపై డేవిడ్ రాజుకు తెలంగాణ రక్షణ సేనతో ఎలాంటి సంబంధం లేదని ఖమ్మం జిల్లా శాఖ వెల్లడించింది.

# పెద్ది యాదిలో.. కేసీఆర్ కంట కన్నీరు





(మొదటి పేజీ తరువాయి)

అనంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి భార్య స్వప్న, పిల్లలు, తల్లి అమృతమ్మ, అన్నదమ్ములు, ఇతర కుటుంబ సభ్యులను కేసీఆర్ పరామర్శించారు. తల్లికి ధైర్యం చెప్పారు. భార్య స్వప్నకు మనోధైర్యం కల్పించారు. పిల్లలను బాగా చదువుకోవాలని ఆశీర్వదించారు. తండ్రి లేని లోటు వారికి కలగకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. "పెద్ది సుదర్శన్‌రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా ఎట్టి పరిస్థితుల్లోనూ అధైర్యపడవద్దు. పెద్ది కుటుంబానికి పెద్దదిక్కుగా నేనున్నా. పార్టీ అండగా ఉంటుంది" అంటూ కేసీఆర్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

### ఆత్మీయుడి జ్ఞాపకాలతో భావోద్వేగం

తెలంగాణ ఉద్యమం నాటి నుంచి పెద్ది సుదర్శన్‌రెడ్డితో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పార్టీ నిర్మాణంలో, వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పెద్ది పోషించిన పాత్రను స్మరించుకున్నారు. చిరునవ్వుతో, కల్మషం లేని మనసుతో అందరితో ఆత్మీయంగా మెలిగే పెద్ది ఇక లేరనే వాస్తవాన్ని జీర్ణించుకోలేక కేసీఆర్ కొద్దిసేపు విషణ్ణ వదనంతో మౌనంగా ఉండిపోయారు. పెద్ది పిల్లలను అక్కున చేర్చుకుని భావోద్వేగానికి గురయ్యారు. కేసీఆర్ పరిస్థితిని గమనించిన పార్టీ ముఖ్య నాయకులు ఆయనను అనునయించడంతో కొంత తేరుకున్నారు.

### పిల్లలకు రూ.2 కోట్లు.. తల్లికి రూ.25 లక్షలు

ఇప్పటికే ప్రకటించిన మేరకు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.కోటి చొప్పున మొత్తం రూ.2 కోట్ల చెక్కులను కేసీఆర్ అందజేశారు. పెద్ది తల్లి అమృతమ్మకు రూ.25 లక్షల చెక్కును అందించారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు.

### కేసీఆర్‌కు దారిపొడవునా కార్యకర్తల సంఘీభావం

పెద్ది కుటుంబాన్ని పరామర్శించేందుకు నల్లబెల్లికి వస్తున్న కేసీఆర్‌కు దారిపొడవునా బీఆర్ఎస్ శ్రేణులు సంఘీభావం తెలిపారు. పార్టీనే తమ కుటుంబంగా భావిస్తున్న కార్యకర్తలు అధినేతకు అభివందనం చేస్తూ ఆయన వెంట నిలిచారు. కేసీఆర్ కూడా పలుచోట్ల తన కాన్వాయ్‌ను ఆపి కిందకు దిగి కార్యకర్తలను పలకరించారు. "అధైర్యపడవద్దు.. మీకు నేనున్నాను" అంటూ వారిని ఓదార్చి, ధైర్యం చెప్పారు. దీంతో కార్యకర్తలు భావోద్వేగానికి గురయ్యారు. పెద్ది సుదర్శన్‌రెడ్డికి నివాళులర్పించేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు నర్సంపేట వైపు తరలి వచ్చారు. దీంతో నల్లబెల్లి, నర్సంపేట పరిసర ప్రాంతాలు జనసందోహంతో నిండిపోయాయి.

### వరంగల్‌లో కార్యకర్తలతో కలిసి భోజనం

అనంతరం వరంగల్‌లో పార్టీ నేతలు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో కేసీఆర్ పాల్గొన్నారు. వేలాది మంది కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. పార్టీ సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మీకాంతరావుతో పాటు వరంగల్ జిల్లా ముఖ్య నాయకులతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఎర్రవెల్లి నివాసానికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి తల్లి అమృతమ్మ, భార్య స్వప్న, కుమారుడు నిదర్శన్‌రెడ్డి, కుమార్తె ధర్మిష్ట, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కేసీఆర్ వెంట పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు, వరంగల్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలి

హైదరాబాద్, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):



ఆషాఢ మాస బోనాల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు ఆయన వెంట ఉన్నారు. ఉదయం నాంపల్లిలోని శ్రీ ఏడు గుళ్ల పోచమ్మ అమ్మవారిని కేటీఆర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చార్మినార్ వద్ద ఉన్న శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఓల్డ్‌సిటీలోని బంగారు మైసమ్మ, అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవార్ల ఆలయాల్లోనూ పూజలు నిర్వహించారు. తర్వాత లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయానికి చేరుకున్న కేటీఆర్‌కు ఆలయ నిర్వాహకులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన తెలంగాణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. "తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలకు, అన్నదమ్ములకు బోనాల పండుగ శుభాకాంక్షలు. లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి. అమ్మవారి కృపతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులందరూ సంతోషంగా ఉండాలి. హైదరాబాద్‌లో వ్యాపారాలు బాగా సాగాలి" అని కేటీఆర్ ఆకాంక్షించారు. తనను బోనాల వేడుకలకు ఆహ్వానించిన నిర్వాహకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మీరాలంమండి శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని కేటీఆర్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే అంబర్‌పేట్ నియోజకవర్గంలోని శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం, ముషీరాబాద్ రాంనగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రత్యేక పూజలు, లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద శ్రీ కనకాల కట్ట మైసమ్మ దేవాలయం, బల్కంపేట శ్రీ ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద జరిగిన బోనాల వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. కేటీఆర్ పర్యటించిన ప్రతి ప్రాంతంలో భక్తులు, స్థానికులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు స్వాగతం పలికారు. పలుచోట్ల ప్రజలు కేటీఆర్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు. బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం ఆనందంగా ఉండాలని కోరుకున్నారు.

# వైభవంగా బోనాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థించినట్లు తెలిపారు.

### బోనాల నిర్వహణకు రూ.20 కోట్లు

హైదరాబాద్ బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు కేటాయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి చాటిచెప్పేలా నెలరోజులుగా వివిధ కార్యక్రమాలు, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో బోనాల జాతరలను మరింత మెరుగైన రీతిలో నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. చివరి భక్తుడికీ అమ్మవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

### పలు ఆలయాల్లో మంత్రుల ప్రత్యేక పూజలు

బోనాల ఉత్సవాల్లో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్‌లు నగరంలోని పలు ప్రముఖ అమ్మవారి ఆలయాలను సందర్శించారు. గౌలీపుర దర్వాజాలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి మాతేశ్వరి భారతమాత దేవాలయం, శ్రీ కోట మైసమ్మ దేవాలయం, అక్కన్న మాదన్న శ్రీ మహంకాళి ఆలయం, మిరాలంమండి శ్రీశ్రీ మహంకాళేశ్వర ఆలయం, గౌలీపురా లలిత్‌బాగ్ రోడ్డులోని పటేల్‌నగర్ శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం, గడ్డి అన్నారం శ్రీ పోచమ్మ ఆలయం తదితర ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిరాలంమండి మహంకాళేశ్వర ఆలయంలో ప్రభుత్వం తరఫున బోనం, పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అక్కడ జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తులతో కలిసి నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్‌తో కలిసి మంత్రి నృత్యం చేయడంతో భక్తుల్లో ఉత్సాహం నెలకొంది. రేణుకా ఎల్లమ్మ ఆలయంలోనూ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు.



### భక్తులకు పకడ్బందీ ఏర్పాట్లు

బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయాల వద్ద భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, భక్తుల క్యూలైన్లు తదితర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

### ప్రముఖుల దర్శనం

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారిని హైకోర్టు న్యాయమూర్తి ఎస్. నందసింహా, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తదితరులు దర్శించుకున్నారు. కలెక్టర్ అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, వివిధ శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, భక్తి విశ్వాసాలకు, సంస్కృతి వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని మంత్రులు పేర్కొన్నారు. ప్రజలందరికీ సుఖశాంతులు, సిరిసంపదలు కలగాలని, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.





# యూసీ బర్క్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పునరుత్పాదక ఇంధన విధానం సమావేశంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పారదర్శకమైన హరిత విధానాల ద్వారా స్వచ్ఛ ఇంధన రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్రంలో సౌరశక్తి సహా పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని వేగంగా పెంచుతున్న తీరును భట్టి విక్రమార్క వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో సౌర విద్యుత్ ప్రాజెక్టుల నిర్వహణ, పీఎం-కుసుమ్ పథకం ద్వారా రైతులకు స్వచ్ఛ ఇంధనాన్ని అందించే చర్యలను ఆయన వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో అమలు చేస్తున్న ఈ నమూనాలపై సమావేశంలో పాల్గొన్న నిపుణులు ఆసక్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాతో పాటు స్వచ్ఛ సాంకేతిక పరికరాల తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

### సిలికాన్ వ్యాలీ సాంకేతికతతో తెలంగాణకు కొత్త ఇంధన దిశ

సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలు, కాలిఫోర్నియా ఇంధన రంగంలో సాధించిన అనుభవాలను తెలంగాణలో వినియోగించుకునే అవకాశాలపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. విద్యుత్, రవాణా, పారిశ్రామిక రంగాలు, వాతావరణ మార్పుల నియంత్రణకు సంబంధించిన అంశాల్లో సంయుక్త అధ్యయనాలు నిర్వహించడం, విధాన నిర్ణేతలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా తెలంగాణ ఇంధన భద్రతను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు.



# ఆదివాసీల పోరాట చరిత్ర ఎంతో గొప్పది

(మొదటి పేజీ తరువాయి)

స్వేచ్ఛ, సమానత్వం కోసం సాగిన పోరాటాల చరిత్రేనని సీతక్క అన్నారు. అడవిలో పూర్వీకులు జీవనం ప్రారంభించిన నాటి నుంచి ప్రకృతితో మమేకమై ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని తెలిపారు. కాకతీయులకు వ్యతిరేకంగా పోరాడిన సమ్మక్క-సారక్క, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన బిర్సా ముండా, రాంజీ గోండు, నిజాం పాలనకు వ్యతిరేకంగా జల్, జంగల్, జమీన్ కోసం పోరాడిన కొమరం భీమ్ వరకు ఆదివాసీలు పోరాటాల్లో ముందున్నారని గుర్తుచేశారు. ఆ పోరాటాలు హక్కులు, స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం కోసం జరిగాయని, అనేక మంది ప్రాణత్యాగాలు చేసినప్పటికీ ఆదివాసీ సమాజానికి రావాల్సిన ఫలితాలు పూర్తిస్థాయిలో దక్కలేదని అన్నారు.

### రాజ్యాంగ హక్కులను పక్కాగా అమలు చేయాలి

ఆదివాసీలకు రాజ్యాంగం ప్రత్యేక హక్కులు, రక్షణలు కల్పించిందని సీతక్క తెలిపారు. ఆదివాసీ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఐదవ షెడ్యూల్, ఈశాన్య రాష్ట్రాలకు ఆరవ షెడ్యూల్ ద్వారా ప్రత్యేక హక్కులు కల్పించారని చెప్పారు. అయితే వాటి అమలులో అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, నిబంధనలు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల ఆదివాసీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం పోరాడటం అంటే ఇతర కులాలు, ప్రాంతాల ప్రజలను వ్యతిరేకించడం కాదని స్పష్టం చేశారు. అందరితో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లలా కలిసి ఉంటూనే రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

### ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతులు కల్పించి ఆదివాసీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని సీతక్క తెలిపారు. అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు ఆదివాసీ ప్రజాప్రతినిధుల ప్రధాన డిమాండ్లు అడవిపై హక్కులు, ఉద్యోగాల్లో అవకాశాలు, సొంత ఇళ్లు కల్పించడమేనని అన్నారు. అటవీ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడంతో పాటు ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పేదలకు పెద్ద సంఖ్యలో ఇళ్లు కేటాయిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానిదని అన్నారు.

### భాష, సంస్కృతిని కాపాడుకోవాలి

ఆదివాసీ సమాజం తన భాష, వేషధారణ, సంస్కృతి, సంప్రదాయాలు, గోత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని సీతక్క పిలుపునిచ్చారు. ఇవే ఆదివాసీల అస్తిత్వం, గుర్తింపు అని అన్నారు. భాషను కోల్పోతే జాతి తన గుర్తింపును కోల్పోయే ప్రమాదం ఉందని, అందువల్ల ఆదివాసీ భాషలు, సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా ఆదివాసీ సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి

అశ్వరావుపేట పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క గ్రామీణ మహిళా సమాఖ్య భవనాన్ని సందర్శించి మహిళా సంఘాల కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. అలాగే నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. గర్భిణుల కోసం నిర్వహించిన సామూహిక శ్రీమంత కార్యక్రమంలో కూడా మంత్రి పాల్గొన్నారు. ఆదివాసీ సమాజం అభివృద్ధి, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సీతక్క భరోసా ఇచ్చారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## రంగారెడ్డి



## లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా అమ్మవారి ఊరేగింపు

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :

లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదివారం సాయంత్రం అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అడికే రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, మేళతాళాలు, సాంప్రదాయ వాయిద్యాల నడుమ భక్తులు ఉత్సాహంగా ఊరేగింపులో

కాలనీ ప్రధాన వీధుల మీదుగా సాగిన ఊరేగింపు నల్లపోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఊరేగింపులో హనుమాన్, రఘుపతి, రవీందర్, ప్రకాష్, శ్రీకాంత్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బుక్క వేణుగోపాల్ దంపతులకు బండి సంజయ్ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :




తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్ కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 10, 2026 నాటికి 25వ వివాహ వార్షి కోత్సవాన్ని పూర్తి చేసుకోబోతున్న బుక్క వేణుగోపాల్, బుక్క సుచరిత దంపతులకు బండి సంజయ్ ముందుగానే ప్రత్యేకంగా వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దంపతులు సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు.

## మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో ఘనంగా బోనాల వేడుకలు

### -పలు అమ్మవారి దేవాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ రాష్ట్ర విశిష్ట పండుగ అయిన ఆషాఢ బోనాల సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో కాటేదాన్, బుద్వేల్, మదుబన్ కాలనీ, పద్మశాలిపురం ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. బోనాల పండుగను పురస్కరించుకుని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదివారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు అమ్మవారి దేవాలయాలను సందర్శించారు. వివిధ ఆలయాల్లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలు ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :



బోనాల పండుగ సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ శ్రీ పోచమ్మ దేవాలయాన్ని తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ దర్శించు కున్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్వ సత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా ముదిరాజుల బోనాల వేడుకలు

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతి నిధి, ఆగస్టు 9:



సంగారెడ్డి పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు ఆధ్వర్యంలో స్థానిక ఐబీ నుంచి కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ బోనాల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని శివాలయం నుంచి మహిళా భక్తులు బోనాలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరారు. అక్కడి నుంచి దుర్గమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు కొనసాగింది. ఊరేగింపులో పోతురాజుల నృత్యాలు, కళాకారుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోత, కళాకారుల నృత్యాలు, యువత ఉత్సాహంతో వేడుకల ప్రాంతం సందడిగా మారింది. అమ్మవారి పలారం బండిని శివాలయం నుంచి దుర్గమ్మ దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఆలయానికి చేరుకున్న అనంతరం మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులిమామిడి రాజు, తెర్పోల్ సర్పంచ్ సత్యనారాయణ, సంగారెడ్డి ముదిరాజ్ సంఘం గౌరవ అధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు జనార్దన్, ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు తిరుమలరావు, రాంగోపాల్, సుమంగళి చంద్రశేఖర్,

రామచందర్, బొట్టు వెంకన్న, ప్రచార కార్యదర్శి ఆర్కే రామకృష్ణ, సుగుణాకర్ తదితరులు హాజరయ్యారు. యువ నాయకులు, కౌన్సిలర్ రమణ, భువన్, సుధాకర్, లింగమూర్తి, మందుల నాగరాజు, మందుల గోపీకృష్ణ, మిఠాయి నారాయణ, మిఠాయి వీరన్న, డి. నారాయణ, అడ్వకేట్ ఎస్వీ శ్రీనివాస్, సాయికిరణ్, బుస సురేందర్, శివ, రవి, కేశవులు తదితరులు పాల్గొన్నారు. బోనాల వేడుకలకు ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్దలు, ప్రముఖులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో సంగారెడ్డి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక కళారూపాల సమ్మేళనంగా నిలిచాయి.

# రేపు పటాన్ చెరు లో వర్కింగ్ జర్నలిస్టుల టియు- ఐజేయు సమావేశం!

### - జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 9:



తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీ యు డబ్ల్యూ- జే ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఆర్.అనిల్ కుమార్ ఆదివారం తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా యూనియన్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామని అన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలం, హెల్త్ కార్డుల విషయం కూడా చర్చించనున్నట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిపోయిన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్ తో పాటు

జాతీయ సభ్యులు, రాష్ట్ర సభ్యులు, రాష్ట్ర కమిటీ నాయకులు హాజరు అవుతున్నారు.

జిల్లా కమిటీ నాయకులు, ఈసీ సభ్యులు, టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్రెస్ క్లబ్‌ల అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు హాజరుకావాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక ఎజెండాగా ఈ సమావేశం జరుగుతున్నందున... ప్రతి ఒక్కరు సకాలంలో హాజరు కావాల్సిందిగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

# హైడ్రాకు పెరుగుతున్న ప్రజాదరణ

### చెరువులు, పార్కుల పరిరక్షణకు వెల్లువెత్తుతున్న మద్దతు

### సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయంపై నగరవాసుల హర్షం

### పుప్పాలగూడ, గచ్చిబౌలి ప్రాంతాల్లో భారీ సంఘీభావ ర్యాలీలు

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :




చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న 'హైడ్రా' వ్యవస్థకు నగరవ్యాప్తంగా మద్దతు వెల్లువెత్తుతోంది. కబ్జాల బారి నుండి ప్రభుత్వ స్థలాలను, జలాశయాలను పటిష్టంగా కాపాడుతున్న హైడ్రాకు, ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతుగా పలు కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నాయి. ?దేశంలోనే ప్రప్రథమంగా ఇటువంటి కీలక వ్యవస్థను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నగరవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, హైడ్రాను నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఐటీ కారిడార్ సమీపంలోని గండిపేట మండలం పుప్పాలగూడ – నార్సింగి సరిహద్దులో ఉన్న 52.20 ఎకరాల ముష్కిన్ చెరువును ఆక్రమణదారుల నుంచి హైడ్రా కాపాడింది. దాదాపు 35 ఎకరాల మేర జరిగిన కబ్జాలను తొలగించి చెరువును పునరుద్ధరించి నందుకు గాను స్థానిక గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ వాసులు భారీ ర్యాలీ నిర్వహించి తమ మద్దతు తెలిపారు.

గచ్చిబౌలిలోని జనార్దన హిల్స్ కాలనీలో ఆక్రమణలకు గురైన వరద కాలువను, దానికి ఆనుకుని ఉన్న పార్కు స్థలాన్ని విడిపించినందుకు స్థానిక నివాసితులు ఆదివారం బ్రహ్మరథం పట్టారు. ఈ ర్యాలీలో సీనియర్ సిటిజన్లు, మహిళలు, యువకులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని నగర భవిష్యత్ బాగుండాలంటే హైడ్రా ఉండాల్సిందే అని నినాదాలు చేశారు. భవిష్యత్తులో హైదరాబాద్‌ను వరద రహిత నగరంగా మార్చాలంటే జలాశయాలను కాపాడుకోవడం అత్యవసరమని, ప్రభుత్వ పరిరక్షణ చర్యలకు ప్రతి ఒక్కరూ సహక రించాలని ఈ సందర్భంగా పలువురు ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# జగ్గారెడ్డి ఆధ్వర్యంలో బోనాల వేడుకలు

### - అంగరంగ వైభవంగా ఉత్సవాలు

సంగారెడ్డి. వార్తా వేదిక సూర్య ఆగస్టు 9:



సంగారెడ్డి పట్టణంలో దుర్గమ్మ బోనాల వేడుకలు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిర్మల జగ్గారెడ్డి కూతురు జయా రెడ్డి అమ్మవారికి బోనం సమర్పించారు. ఎంపీడీవో ఆఫీస్ నుండి బైపాస్ నుంచి కళాకారుల ప్రదర్శనలు, నృత్యాలు, డప్పు చప్పుళ్ల నడుమ బోనాల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని శివాలయం నుంచి మహిళా భక్తులు బోనాలను తలపై ఎత్తుకొని ఊరేగింపుగా బయలుదేరారు. అక్కడి నుంచి దుర్గమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు కొనసాగింది. ఊరేగింపులో పోతురాజుల నృత్యాలు, కళాకారుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోత, కళాకారుల నృత్యాలు, యువత ఉత్సాహంతో వేడుకల ప్రాంతం సందడిగా మారింది. అమ్మవారి పలారం బండిని శివాలయం నుంచి దుర్గమ్మ దేవాలయం వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఆలయానికి చేరుకున్న అనంతరం మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులతో కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి కౌన్సిలర్లు పట్టణ పెద్దలు, ప్రముఖులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో సంగారెడ్డి పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, సంప్రదాయం, సాంస్కృతిక కళారూపాల సమ్మేళనంగా నిలిచాయి.



## రేపు పాలారం బండి ఊరేగింపు.. పెద్ద సంఖ్యలో పాల్గొనాలి : టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పార్వతాల రాజేందర్

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :

జంగమ్మెటలోని శ్రీ బంగారు మైసమ్మ దేవాలయం నుంచి సోమవారం పాలారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పార్వతాల రాజేందర్ తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంప్రదాయంలో భాగంగా ఈ ఏడాది కూడా కళాకారుల ప్రదర్శనలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపును వైభవంగా నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## దుర్గమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన ఉమారెడ్డి

### - రాంభాగ్ దుర్గామాత మందిరంలో ఘనంగా బోనాల వేడుకలు

రాజేంద్రనగర్, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :



రాంభాగ్‌లోని దుర్గామాత మందిరంలో ఆషాఢ బోనాల వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమారెడ్డి దుర్గమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఉమారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుష్ప, నాగమణి, శమంత , సరిత, చిన్న భారతి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే నా ధ్యేయం

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 09(వార్త వేదిక సూర్య)



బౌద్ధనగర్ డివిజన్ లోని మజీద్ యు క్యాబ్ సమీపంలోని నాలాలో పెద్దఎత్తున చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ అక్కడికి చేరుకొన్నారు. అనంతరం సమస్యను గుర్తించిన వెంటనే పరిశుద్ధ కార్మికులను పిలిపించి నాలాలో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..నాలా పరిసరాలను శుభ్రపరిచి పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరిచారు. చెత్త పేరుకుపోకుండా స్థానికులు కూడా నాలాలో వ్యర్థాలు వేయకుండా సహకరించాలని సూచించారు. పారిశుధ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## అమ్మవారికి బోనం సమర్పించిన మంద జగన్ కుటుంబ సభ్యులు

సికింద్రాబాద్, ఆగస్టు 09(వార్త వేదిక సూర్య)



ఆషాఢ మాసం సందర్భంగా బోనాలు ఉత్సవాలు పురస్కరిం చుకొని బౌద్ధనగర్ డివిజన్ పోచమ్మ మైసమ్మ ఆల యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు, సికింద్రాబాద్ పద్మ శాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఈ సంద ర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 82
సోమవారం
10 ఆగష్టు 2026



# భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

సికింద్రాబాద్, ఆగస్టు 09(వార్త వేదిక సూర్య)

ఆషాఢ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్ బంగారు మైసమ్మ ఆలయం మరియు పరిసర ప్రాంతాల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సుల ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కిషోర్ గౌడ్, రామేశ్వర్ గౌడ్, చైర్మన్ పవన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, రాజేష్, పాక సాయి, శైలేందర్, సాయి యాదవ్, మానస, నితీష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా బోనాల వేడుకలు

## విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

మహేశ్వరం ఆగస్టు 09 వార్త వేదిక సూర్య



శ్రీ చైతన్య పాఠశాల మహేశ్వరం బ్రాంచ్‌లో బోనాల పండుగ వేడుకలను సాంప్రదాయబద్ధంగా, నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగ విశిష్టతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం వెంకట్ రెడ్డి , ఆర్ఐ రవీందర్ రెడ్డి , అకడమిక్ కోఆర్డినేటర్ జితేందర్ , ప్రిన్సిపల్ సోమేశ్వరి, డీన్ శ్రీకాంత్, ఏవో ప్రమోద్, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రియాంక, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ నాగపోసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా విద్యార్థులు బోనాల పండుగకు సంబంధించిన సాంప్రదాయ దుస్తులు ధరించి, ప్రత్యేక కార్యక్రమాలు సాంస్కృతిక ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. పండుగ ప్రాముఖ్యత, మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు.

పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.


# బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల

సికింద్రాబాద్, ఆగస్టు 09 (వార్త వేదిక సూర్య)



బోనాల పండుగ సందర్భంగా సీతాఫలమండి డివిజన్‌లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. డివిజన్ పరిధిలోని పలు ఆలయాల కమిటీల ఆహ్వానం మేరకు మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల పలు ఆలయాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ఘన స్వాగతం పలికారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు సాగాలని డా. సామల హేమ ప్రత్యేకంగా ప్రార్థించారు. అదేవిధంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఘనంగా రావిరాల పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



## రావిరాల పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

## కొంగర రావిరాల, జన్నాయిగూడ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ

## ప్రజల సహకారం అందరి సహకారంతో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాం

## అధ్యక్షులు ఆకుల రమేష్ ముదిరాజ్

## కార్యదర్శి పొలమోని ఆంజనేయులు ముదిరాజ్, గోనెమోని దేవేందర్ ముదిరాజ్

మహేశ్వరం, ఆగస్టు 09, వార్త వేదిక సూర్య

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామంలో ముదిరాజ్ కుల దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నాడు తెల్లవారుజామున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శి మాట్లాడుతూ ప్రజల సహకారం అందరి సహకారంతో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తాం అన్నారు. ప్రతి సంవత్సరం మాదిగ ఈ సంవత్సరం ఇంకా అత్యంత వైభవంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించడం ప్రత్యేక పూజలు నిర్వహించడం భక్తులు కోరిన కోరికలు నెరవేర్చే పెద్దమ్మతల్లి భక్తుల అధిక సంఖ్యలో వచ్చి పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఏ విధంగా రాజకీయ నాయకులు ప్రముఖులు గ్రామ ప్రజలు ముదిరాజ్ సంఘం నాయకులు ప్రత్యేకంగా దర్శించుకున్నారు.

**కొంగర రావిరాల, జన్నాయిగూడ ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక**

**అధ్యక్షులు ఆకుల రమేష్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు**

సొప్పరి దర్శన్ ముదిరాజ్, పిట్టల శ్రీశైలం ముదిరాజ్ సప్పిడి శ్రీరాములు ముదిరాజ్, గోదాసు నర్సింహ్మా ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి మీగడ రాజ్ కుమార్ ముదిరాజ్, కార్యదర్శి పొలమోని ఆంజనేయులు ముదిరాజ్, గోనెమోని దేవేందర్ ముదిరాజ్ పిట్టల రాజు ముదిరాజ్ కోశాధికారి గడ్డగూటి వెంకటేష్ ముదిరాజ్,ఉప కోశాధికారి సప్పిడి శ్రీనివాస్ ముదిరాజ్,కందిరీగల సుధాకర్ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు రాగనమోనిప్రబాకర్ ముదిరాజ్,పిట్టల శేఖర్ ముదిరాజ్, గోనమోని రవిందర్,గోదాసు అరుణ్ ముదిరాజ్,పిట్టల శివ శంకర్ ముదిరాజ్,గోదాసు రాజు ముదిరాజ్,పిట్టల రవి యాదయ్య గోదాసు ప్రసాద్ ముదిరాజ్,లింగం తిరుమలేష్ ముదిరాజ్

**ముఖ్య సలహా దారులు**

లింగం నర్సింహ్మా ముదిరాజ్,గోనెమోని బాల్ రాజా ముదిరాజ్, రాగనమోని మహేందర్, కాగు హరిరాజు ముదిరాజ్, సొప్పరి యాదయ్య ముదిరాజ్ తలారి శ్రీనివాస్ ముదిరాజ్,సప్పిడి బిక్షపతి ముదిరాజ్,మీగడ కృష్ణ ముదిరాజ్,పొలమోని శంకరయ్య ముదిరాజ్, కందిరీగల చిన్న యాదయ్య ముదిరాజ్,లింగం సురేష్ ముదిరాజ్ గోనమోని యాదయ్య ముదిరాజ్ గోనమోని కుమార్ ముదిరాజ్, బుట్టి జంగయ్య ముదిరాజ్,పిట్టల బాబులు ముదిరాజ్, రాగనమోని మల్లేష్ ముదిరాజ్ రాగనమోని వెంకటేష్ ముదిరాజ్,సప్పిడి సుదర్శన్ ముదిరాజ్,పిట్టల జంగయ్య ముదిరాజ్, గోనమోని అశోక్ ముదిరాజ్,గోనమోని జనార్దన్ ముదిరాజ్ సామ సత్తయ్య ముదిరాజ్, కాగు నర్సింహ్మా ముదిరాజ్, పొలమోని ప్రభాకర్ ముదిరాజ్ మీగడ శ్రీనివాస్ ముదిరాజ్, లింగం శ్రీనివాస్ ముదిరాజ్, లింగం కృష్ణ ముదిరాజ్, పొలమోని మహేందర్ ముదిరాజ్లింగం విజయ్ కృష్ణ ముదిరాజ్ గోదాసు ఇబ్రాహీం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులకు ఘన స్వాగతం

## శంషాబాద్ ఎయిర్పోర్ట్‌లో క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో సన్మానం

మహేశ్వరం09 వార్త వేదిక సూర్య

మహేశ్వరం. మానకొండూరు శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,వారి పుణ్య దంపతులు డాక్టర్ అనురాధమ్మ గారు విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చారు. వారు శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్‌కు చేరుకున్న సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, గజమాలతో సత్కరించి, శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: స్టేట్ సెక్రటరీ, రంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ , అట్రాసిటీ మెంబర్ కొంకణి విజయ్ కుమార్ , రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు, మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్ , కంటెస్టెడ్ కార్పొరేటర్ మదారి శ్రీనివాస్ , పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ రావుల లింగం , మహేశ్వరం నియోజకవర్గం వైస్ చైర్మన్ ఒత్తులు నారాయణ



, యువజన నాయకులు వరికుప్పల సురేష్ రాజ్, బోధ రాఘవేందర్, తడకల నితీష్, ఎస్సీ డిపార్ట్మెంట్ మున్సిపల్ చైర్మన్ కప్పల రాజు , వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్ , మహేశ్వరం మండల జనరల్ సెక్రెటరీ బుసనగరి స్వామి, బాట రాజు, బొల్లపల్లి జంగయ్య , బాచుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డ్ మెంబర్ కృష్ణ , శ్రీశైలం, కంటెస్టెడ్ సర్పంచ్ విజయ్, మహేందర్, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాద్‌నగర్, ఎల్బీ నగర్ ఎస్సీ డిపార్ట్మెంట్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

**యువతే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక.. ప్రజాసేవే యువజన కాంగ్రెస్ లక్ష్యం -- కిన్నెర హరికృష్ణ**

**యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి బాలింతలకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ల పంపిణీ**

దేవరకొండ, ఆగస్టు 9 ( వార్త వేదిక సూర్య ):-

యువతను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతం చేసి దేశ నిర్మాణంలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో ఏర్పడిన యువజన కాంగ్రెస్ ప్రజాసేవలో ముందుండాలని దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ అన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ప్రసూతి పొందిన బాలింతలను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలింతలకు బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు

ఈ సందర్భంగా కిన్నెర హరికృష్ణ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా యువతను ప్రజాసేవ వైపు నడిపించే శక్తివంతమైన వేదికగా పనిచేస్తోందన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పోరాడుతూ వచ్చిందని తెలిపారు

యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, ప్రజా సమస్యలపై అవగాహన కల్పించడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత భాగస్వామ్యాన్ని పెంచడం, సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడం, ప్రజలకు అండగా నిలవడం యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యాలని అన్నారు.

“యువత రాజకీయాల్లోకి రావడం అంటే కేవలం పదవుల కోసం రావడం కాదు.. ప్రజల కోసం పనిచేసే బాధ్యతను స్వీకరించడం. ప్రజల కష్టాల్లో తోడుగా నిలిచి, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకత్వాన్ని తయారు చేయడమే యువజన కాంగ్రెస్ అసలు లక్ష్యం” అని కిన్నెర హరికృష్ణ పేర్కొన్నారు .కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ బలమైన వెన్నెముక లాంటిదని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో యువతను ఏకం చేసి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు

ప్రజాసేవలో భాగంగా పేదలు, మహిళలు, వృద్ధులు, యువత, విద్యార్థులు, రైతులు, కార్మికులకు అండగా నిలవాలని, అత్యవసర సమయాల్లో ప్రజలకు సహాయం చేయడంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలని అన్నారు. ప్రసూతి అనంతరం ఆసుపత్రిలో ఉన్న బాలింతలను పరామర్శించి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు అందించడం కూడా ప్రజాసేవలో భాగమేనని సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే బాలు నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వారికి చేరవేయడంలో యువజన కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర పోషించాలని కిన్నెర హరికృష్ణ కోరారు

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజాసేవలో దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు మేడ సైదులు, నేనావత్ మోతిలాల్. నియోజకవర్గం ఉపాధ్యక్షులు కేతావత్ రమేష్. నియోజకవర్గం ప్రధాన కార్యదర్శులు ఏకుల అంబేద్కర్, ఉమేర్ ఖాషీం, దుబ్బ చరణ్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగటి హరీష్, దేవరకొండ మండల అధ్యక్షుడు ముకురోజు రాజు, చందంపేట మండల సాయి రాథోడ్, నేరడుగొమ్ము అధ్యక్షుడు నీలం ఆంజనేయులు యాదవ్, పీఏపల్లి అధ్యక్షుడు రమేష్ నాయక్, దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఇస్మాయిల్. ఆయా మండలాల కార్యవర్గ సభ్యులు రేకులగడ్డ సర్పంచ్ ఎలుక జలంధర్, కొర్ర రమేష్ నాయక్. కేతావత్ సుభాష్. పొట్ట ప్రభు, కొర్ర కుమార్, ధన్ రాజ్ యాదవ్. చందంపేట సోషల్ మీడియా కోఆర్డినేటర్లు బొడ్డుపల్లి మల్లిఖార్జున్. లింగాల నాగేష్ గౌడ్. భూతం వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ




# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి: ఏజీఎం వెంకటరెడ్డి

## శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా

మహేశ్వరం ఆగస్టు 09 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల బాధ్యతల ప్రమాణ స్వీకార కార్యక్రమం (ఇన్వెస్టిచర్ సెరిమనీ) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం వెంకటరెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై, ఎన్నికైన విద్యార్థి ప్రతినిధులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి, మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, తమకు అప్పగించిన బాధ్యతలను క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ, సేవాభావం, బాధ్యతాయుతమైన ఆలోచన, సమర్థవంతమైన నాయకత్వం ఉంటే జీవితంలో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు తమ వంతు కృషి చేస్తూ, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ అమీన్ సార్ పాల్గొని, ఎన్నికైన విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపల్ సోమేశ్వరి, మాట్లాడుతూ, గొప్ప నాయకుల సేవలు, వారి నాయకత్వ లక్షణాలు విలువలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఆర్ఐ రవీంద్ర , అకడమిక్ కోఆర్డినేటర్ జితేందర్ , డీన్ శ్రీకాంత్, ఏవో ప్రమోద్, పీటీ టీచర్ యాదగిరి, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రియాంక, ప్రీ-ప్రైమరీ ఇన్‌చార్జ్ నాగ పోసి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని పెంపొందిస్తూ, బాధ్యతాయుతమైన భవిష్యత్ పౌరులుగా తీర్చిద్దడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.

# తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా మారేడ్పల్లి బోనాలు

సికింద్రాబాద్, ఆగస్టు 09 (వార్త వేదిక సూర్య)



మారేడ్పల్లి బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో పలు అమ్మవారి దేవాలయాలను ఆదివారం మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ..బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, తరతరాలుగా వస్తున్న ఈ పవిత్ర సంప్రదాయాలను భక్తిశ్రద్ధలతో కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మారేడ్పల్లి బోనాల సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవార్లకు సమర్పించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ పరిసరాలు భక్తుల నామస్మరణతో మార్మోగాయి.

# అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

## బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 09(వార్త వేదిక సూర్య)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మహిళ సీనియర్ నాయకురాలు మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు. ఆదివారం తార్నాక డివిజన్ సండే మార్కెట్ పలు ప్రాంతాల్లో ఆలయాన్ని దర్శించుకొని బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద భక్తుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. డప్పుల మోతలు, భక్తుల నినాదాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరి జీవితాల్లో అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భక్తులు ఆకాంక్షించారు. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఐక్యత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# నేనావత్ సతీష్ మృతి బాధాకరం

## -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఆగస్టు 9 (వార్తలు వేదిక సూర్య ):-



నేరడుగొమ్ము మండలం పడమటి తండాకు చెందిన నేనావత్ సతీష్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పడమటి తండాలో నేనావత్ సతీష్ మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన రమావత్ రవీంద్ర కుమార్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సతీష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ ముత్యాలమ్మ అరెకంటి రాములు, పల్స వెంకటయ్య, కుంటిగోర్ల నాగరాజు, మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
GENERALNEWS
https://epaper.vaarthavedikasurya.com


# నాగర్‌కర్నూల్



## యంబి చర్చ్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం

నాగర్ కర్నూల్ ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎంబి చర్చ్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో చర్చ్ ఆవరణలో వివిధ రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటారు. చైర్మన్ హల్దా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అందులో భాగంగానే ఈ విధంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటి భావితరాలకు మంచి వాతావరణాన్ని ఇవ్వాలని అందరికీ పిలుపునిచ్చారు. మొక్కలు నాటే ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ రవికుమార్, సంఘ పెద్దలు బిఎన్ ఏలియా, పి సంపత్ కుమార్, శ్రీకర్ బాబు, విజయ్ కుమార్, లక్ష్మయ్య, కమలమ్మ, లలితమ్మ, సండే స్కూల్ సూపర్డెంట్ సునీత లు పాల్గొని సహకరించిన యంబి చర్చి యూత్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం

నాగర్ కర్నూల్ ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా సోమవారం 33/11 కెవి సబ్ స్టేషన్ మంతటి ఉదయం 11:00గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 33/11ఖఎ మంతటి సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా. ఈ సబ్ స్టేషన్ కు సంబంధించిన వంటి 11ఖఎ ఫీడర్ లు ఆఫ్ లో ఉంటాయి కావున మంతటి, గగ్గలపల్లి, వనపట్ల, అవురీస్ పల్లి, అనంతసాగర్, గడ్డంపల్లి, రాయిపాకుల, గౌతంపల్లి గ్రామాల కు మరియు వనపట్ల క్రషర్ కంపెనీ ల కు పవర్ సప్లై లో అంతరాయం ఉంటుంది కావున ప్రజలు అందరూ గమనించి సహకరించగలరు.

## రైతుల త్యాగం.. అభివృద్ధికి బాట..

### రైల్వే డబుల్ లైన్ కోసం భూములిచ్చిన రైతులకు పరిహారం చెక్కులు

### రైల్వే డబుల్ లైన్ కోసం భూములిచ్చిన రైతుల త్యాగం అభినందనీయం...

### పరిహారం పెంపుపై కలెక్టర్‌తో చర్చిస్తా.. కేంద్రంతో ఎంపీ మాట్లాడాలి..

### మదనపురం రైల్వే గేట్ వద్ద ఆర్ఓబీ మంజూరు చేయించాలి: ఎమ్మెల్యే జీఎంఆర్...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య):





రైల్వే డబుల్ లైన్ విస్తరణ కోసం భూములు కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం అందేలా కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) తెలిపారు. మదనపురం మండలం కొన్నూరు గ్రామంలో రైల్వే లైన్ విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రైతులకు పరిహారం చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుకు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవనాధారం, కుటుంబ భవిష్యత్తుతో ముడిపడి ఉంటుందని అన్నారు. రైల్వే డబుల్ లైన్ వంటి ప్రజా అవసరాల కోసం భూములు కోల్పోతున్న రైతుల త్యాగాన్ని ప్రభుత్వం గుర్తించాలని పేర్కొన్నారు.

ఏడు గ్రామాల పరిధిలో రైల్వే డబుల్ లైన్ కోసం సుమారు 23 ఎకరాల 25 గుంటల భూమిని రైల్వే, రెవెన్యూ అధికారులు భూసేకరణ ద్వారా సేకరించారని తెలిపారు. ఈ ప్రక్రియలో పలువురు సన్నకారు, చిన్నకారు రైతులు తమ భూములను కోల్పోయారని చెప్పారు. భూములు కోల్పోయిన వారిలో ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ప్రస్తుత భూముల విలువలతో పోలిస్తే ప్రభుత్వం నిబంధనల ప్రకారం అందిస్తున్న పరిహారం సరిపోవడం లేదని రైతులు చెబుతున్న ఆవేదనను తాను అర్థం చేసుకుంటున్నానని జీఎంఆర్ అన్నారు. పరిహారం పెంచే అవకాశాలపై జిల్లా కలెక్టర్‌తో చర్చిస్తానని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన కొన్ని నిబంధనలు కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ పరిధిలో ఉన్నందున ఎంపీ డీకే అరుణ కేంద్ర, రైల్వే ఉన్నతాధికారులతో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

**మదనపురం రైల్వే గేట్ వద్ద ఆర్ఓబీ అవసరం..**

మదనపురం రైల్వే గేట్ వద్ద మదనపురం, కొత్తకోట, ఆత్మకూరు మండలాల ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రహదారి డబుల్ లైన్ నిర్మాణానికి ఆర్‌అండ్‌బీ శాఖ ద్వారా శంకుస్థాపన చేసిందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మదనపురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) మంజూరు చేయించాలని ఎంపీ డీకే అరుణను ఎమ్మెల్యే కోరారు.

ప్రజా ప్రయోజనం కోసం భూములు కోల్పోయినా రైల్వే డబుల్ లైన్ ద్వారా ప్రాంతానికి మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు అభివృద్ధి వేగవంతమవుతుందనే ఉద్దేశంతో రైతులు సహకరించడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో రైల్వే, రెవెన్యూ అధికారులు, ఆర్డీవో, తహసీల్దార్, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పై సమీక్షించాల్సిన ముఖ్యమంత్రి వరుణ యాగాలతో వంచిస్తున్నారు



**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు**

నాంపల్లి ఆగస్టు09(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండవ రోజు క్లాస్ బోధిస్తున్న ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అనంతర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులకు పోవాలంటే కాలేజీలో స్కాలర్షిప్ రాలేదని సర్టిఫికెట్ల కోసం విద్యార్థులను కాలేజ్ యాజమాన్యాలు వేధిస్తూ ఉంటే విద్యారంగంపై మరియు విద్యార్థుల సంక్షేమంపై దృష్టి సారించకుండా వరునయాగాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ రాష్ట్ర ప్రజలను విద్యార్థి లోకానికి పక్కదారి పట్టిస్తున్నారు . దేశంలో కేంద్ర విద్యా శాఖ మంత్రిని రాజీనామా చేసేంతవరకు పట్టు పట్టిన విద్యార్థి లోకం తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుంటే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులనుకదిలించి బలమైన సమరశీల పోరాటాలకు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. విద్యార్థుల తో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బతకట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని అది కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుభవం కూడా వుంధని విద్యార్థులు తలుచుకుంటే నీ ప్రభుత్వ పునాదులు కదులుతాయని హెచ్చరించారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ పాలక ప్రభుత్వాల బిక్షాకాదని విద్యార్థులు హక్కు అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్

ఖమ్మం పాటి శంకర్ ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కోరే రమేష్ బుడిగ వేంకటేష్ ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, జగదీష్, జగన్,మాజీ నాయకుడు రమావత్ లక్ష్మణ్ నాయక్,లోహి, గణేష్, వర్షిత్, స్పందన, శ్రీహర్షిత, పూజ, ఇనోష్, పవన్ పాల్గొన్నారు.

## వరుణ యాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ .**

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య )



రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయ్ విహార్ ఆవరణలో కృష్ణా నది ఒడ్డున నిర్వహిస్తున్న వరుణ యాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ఆయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి మరోసారి వరుణ యాగం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా బీసీ సంక్షేమ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ ను పరిశీలించారు. అనంతరం విజయ విహార్ వెనుక వైపున కృష్ణ నది ఒడ్డున ఏర్పాటు చేసిన వరుణ యాగం యాగశాల, హోమ గుండాలు, వరుణ యాగం నిర్వహించేందుకు హాజరవుతున్న 108 మంది రుత్వికులకు అవసరమైన ఆసనాలు, యాగాన్ని నిర్వహించేందుకు అవసరమైన సామాగ్రి ,పగోడాలు , బ్యారికేడ్ బందోబస్తు, ఎల్ఈడి స్క్రీన్లు ,పబ్లిక్ అడ్రస్ సిస్టం అన్నింటిని పరిశీలించారు. యాగం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం వరుణ యాగాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాగం సోమవారం తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు ప్రారంభమవుతుందని, సాయంత్రం 3 గంటల 20 నిమిషాలకు పూర్తి కానుందని చెప్పారు. వరుణ యాగం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మాత్రులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లతో పాటు, బందోబస్తు, అన్ని శాఖల ద్వారా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వరుణ యాగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రజలు వరుణ యాగాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఏర్పాటు చేశామని, అంతేకాక విజయ విహార్ ఆవరణలోనే ప్రవచనాలు కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. వరుణ యాగం ఏర్పాట్లను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీయడమే కాకుండా, ప్రత్యక్షంగా ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలను చేశారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన పోలీస్ బందోబస్తు, భద్రత లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలన్ని తీసుకోవాలని, పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వరుణ యాగం సందర్భంగా విజయ విహార్ కు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రవేశ పాసు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హనుమంతరావు వరుణ యాగం ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణారెడ్డి ,రెవెన్యూ ,పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు. కాగా వరుణయాగం సందర్భంగా వరుణ యాగం నిర్వహించే యాగశాల ప్రాంగణంలో మంత్రులు ,పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తిలకించేందుకు ఏర్పాట్లను చేయడం జరిగింది. అంతేకాక ఇక్కడ ఎల్ఈడీ స్క్రీన్లు సైతం ఏర్పాటు చేశారు. అలాగే విజయ్ విహార్ ప్రాంగణంలోని ముందువైపున ప్రవచనాలు వినిపించేందుకు ప్రవచనశాల ఏర్పాటు చేయగా, సాధారణ ప్రజల కోసం గ్యాలరీ, మీడియా గ్యాలరీలు ఏర్పాటు చేయడం జరిగింది. వరుణ యాగం నిర్వహించే క్రతువు మొత్తం తిలకించే విధంగా విజయ విహార్ ప్రాంగణం మొత్తం ఎల్ఈడీలతో అందరికీ అగుపించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది.

# మొసలి ముందు కూర్చొని పూజలు చేసిన పూజారి

ఆగస్టు09 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

కృష్ణా నదిలో సంచరించే మొసలి ఏకము గా నీటిలో నుంచి పుష్కర ఘాటుకు రాగా మొసలి వరుణ దేవుడి వాహనము అంటూ ఆలయ పూజారి అనిల్ శర్మ మొసలి ముందు కూర్చుని మొసలికి పూజలు చేసిన విచిత్ర ఆశ్చర్యకర సంఘటన ఇది.

జోగులాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి దగ్గరి కృష్ణా నది పుష్కర ఘాట్ వద్ద నదిలో ఉండాల్సిన మొసలి ఏకం గా పుష్కర ఘాట్ సమీపానికి రావడం భయాందోళనకు గురిచేసింది. పుష్కర ఘాట్ కు వచ్చిన వారు మొసలిని చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అయితే ఆ తర్వాత జరిగిన పరిణామాలు అందరిని ఆశ్చర్యానికి గురిచేశాయి. ఆదివారం, వరుస సెలవులు కావడం తో బీచుపల్లి దగ్గరి కృష్ణా నది పుష్కర ఘాట్ కు సందర్శకులు, భక్తులు తరలివచ్చారు. నది ఒడ్డున ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకుని పక్కనే కృష్ణమ్మ పరవళ్లను తిలకిస్తున్నారు. అయితే ఇంతలోనే ఓ అనుకోని అతిథిలా ఓ మొసలి నదిలో నుంచి పుష్కర్ ఘాట్ కు వచ్చింది. అది చూసిన కొంత మంది పర్యాటకులు భక్తులు ఒక్కసారిగా ఉలిక్కి పడి భయాందోళనకు గురయ్యారు. కృష్ణానది నీటిలో నుండి పుష్కర ఘాటు పైకి వచ్చిన మొసలి అక్కడి నుంచి నేరుగా ఓ భవనంలోకి వచ్చింది. విషయం తెలుసుకున్న పుష్కర ఘాట్ పురోహితుడు అనిల్ శర్మ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తూ మొసలి ముందు ధైర్యం గా కూర్చొని మంత్రాలు జపిస్తూ మొసలికి ఊదు బత్తీలతో హారతిని ఇస్తూ కుంకుమ, పసుపు, పుష్పాలతో అభిషేకం చేశారు. తన ముందు మనిషి కూసోని ఉన్న మనిషి ని కరిచి ఆహారంగా సేవించే లక్షణం ఉన్న ఆ మొసలి పూజారి అనిల్ శర్మ తన ముందు కూర్చుని తనకు హారతులు పసుపు పూలతో అభిషేకం చేస్తున్న ఆ మొసలి అనుమాత్రము కూడా కదలకుండా పూజలను స్వీకరించినది. ఈ పూజల అనంతరం అర్చకులు అనిల్ శర్మ మాట్లాడుతూ మొసలి వరుణ దేవుడి వాహనమని, మొసలికి పూజలు చేస్తే సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి, పంటలతో ప్రజలు సుభిక్షం గా ఉంటారని, ఆ విధం గానే తాను మొసలి కి పూజలు చేసినట్లు తెలియజేశారు.



## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య:-

కొండమల్లేపల్లి పట్టణం మోర తనుజ - కిరణ్ బాబు కుమార్తెలు ( గాయత్రి మహాలక్ష్మి,భవాని మహాలక్ష్మి) నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం ధన్వి కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కొండమల్లపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి పాల్గొని.. చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఊట్కూరు వేమన్ రెడ్డి, మైలాపురం సర్పంచ్ కట్ట వెంకటరెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, వార్డ్ మెంబర్స్ ఊరే నరేష్, బత్తుల మమతా - విజయ్ మరియు వాసికార్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య):-



ఆదివారం చందంపేట మండలంలోని తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన లకుమారపు మల్లయ్య గారి మాతృమూర్తి లకుమారపు నర్సమ్మ గారి దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహా రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, ఇప్ప తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వెంకులు, మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు ఉపాధ్యక్షులుగా ఏరుకొండ రాము

దేవరకొండ ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీ పద్మావతి గోదా వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టు నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన ఏరుకొండ రామును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికలకు సహకరించిన ఆలయ నిర్మాత గౌరవ అధ్యక్షులు కుంభం మనోహర్ రెడ్డి, కమిటీ అధ్యక్షులు బండారు రాము (సుధాకర్), ప్రధాన కార్యదర్శి మారం భాస్కర్ రెడ్డి ,కోశాధికారి పాంపాటి శ్రీధర్ తదితర పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంత గొప్ప మహా పుణ్యక్షేత్రమైన అర్ధగిరి క్షేత్రంలో ఆలయ కమిటీ లో చోటు దక్కడం సంతోషంగా ఉంది అన్నారు. వెంకటేశ్వర స్వామి కృపతో కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరారు. స్వామి వారి సేవలో ఎల్లవేళలా ముందుంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. కొండమల్లేపల్లి పట్టణం లో ఎలాంటి హిందూ కార్యక్రమాలు చేపట్టిన ఏరుకొండ రాము ముందుంటాడని అతనికి ఉపాధ్యక్ష పదవి ఇవ్వడం సంతోషకరమని పలువురు రాము కు అభినందనలు తెలియజేశారు

## మత్స్యకారుడిపై మొసలి దాడి

ఆగస్టు09 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



గోపాన్పేట్కు చెందిన మహేష్ (30) చేపల వేటకు వెళ్లి నీటిలో దిగగా, ఒక్కసారిగా మొసలి దాడి చేసి గాయపరిచింది. ప్రమాదాన్ని గమనించిన తోటి మత్స్యకారులు వెంటనే స్పందించి మహేష్ను నీటి నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో రామన్పాడ్ డ్యాం బ్యాక్వాటర్ పరిసరాల్లో చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల్లో ఆందోళన నెలకొంది.

## లయన్స్ క్లబ్ మార్షియల్ ఆర్ట్స్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ తెప్ప శ్రీనివాస్ కి గిన్నిస్ వరల్డ్ రికార్డు తై క్వాండో అవార్డు

నాగర్ కర్నూల్ ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ) :




హైదరాబాదులోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం లో జే ఆర్ ఇంటర్నేషనల్ తై క్వాండో అకాడమీ మరియు సుమన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 533 తై క్వాండో స్టూడెంట్స్ తోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అటెమ్ట్ ఈవెంట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అధినేత స్వప్నిల్ మరియు వారి టీం పర్యవేక్షణలో 533 తై క్వాండో స్టూడెంట్స్ తోని వన్ అవర్ (ఒక గంట)లో ఒకేసారి పంచులు,కిక్కులు,బ్లాక్స్ మరియు పుంసే లు ఒక గంటలో వారు ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయడం జరిగింది, అందుకు గాను ఈ ఆటెమ్ట్ కి గిన్నిస్ వరల్డ్ రికార్డు అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మార్షల్ ఆర్ట్స్ డిస్టిక్ చైర్ పర్సన్ లయన్ తెప్ప శ్రీనివాస్ ప్రతిభను చూపినందుకు జె.అర్ ఇంటర్నేషనల్ తై క్వాండో అకాడమీ అధినేత మాస్టర్ గజేంద్ర కుమార్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తై క్వాండో ప్రశంసా పత్రము అందుకోవడం జరిగిందిలి, ఈ అవార్డు తీసుకున్నందుకు నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ సభ్యులు మరియు తై క్వాండో డిస్ట్రిక్ట్ సెక్రటరీ రవికుమార్ ,ట్రెషరర్ స్వాతి అలాగే టైక్వాండో మాస్టర్స్ స్టూడెంట్స్ హర్షం వ్యక్తం చేశారు.

వార్త వేదిక సూర్య – VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 82
సోమవారం 10 ఆగష్టు 2026

## కాలువలకు జలకళ!

**కురుమూర్తిరాయ ఎత్తిపోతల పథకం నుంచి సాగునీటి విడుదల...**

**దుప్పల్లి, కొత్తపల్లి, అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాలకు నీరు..**

**మోటార్లు ఆన్ చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి...**

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య): రైతుల సాగునీటి అవసరాలను తీర్చే దిశగా కురుమూర్తిరాయ ఎత్తిపోతల పథకం నుంచి కాలువలకు నీటిని విడుదల చేశారు. మదనపురం మండలం కొత్తపల్లి గ్రామంలో ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్ ) స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి మోటార్లను ఆన్ చేసి దుప్పల్లి, కొత్తపల్లి, అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాలకు సాగునీటిని విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నీటి లభ్యతకు అనుగుణంగా దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కోయిల్‌సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమా ఫేజ్-1, భీమా ఫేజ్-2 ప్రాజెక్టుల ద్వారా నీటి విడుదల చేపట్టినట్లు పేర్కొన్నారు.

**కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆరోపణ...**

కృష్ణా జలాల కేటాయింపుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. మొత్తం 811 టీఎంసీల కృష్ణా జలాల్లో 512 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణకు 299 టీఎంసీలు మాత్రమే కేటాయించబడిన సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉందని గుర్తు చేశారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో అధిక భాగం తెలంగాణలోనే ఉన్నప్పటికీ రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అప్పటి ప్రభుత్వం ఎందుకు పోరాడలేదని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు విస్తరణ సమయంలో భారీగా నీరు ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతున్న ప్పటికీ బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించలేదని నిలదీ శారు. గత ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు.

**రైతుల అవసరాల మేరకే నీటి విడుదల....**

రైతులకు ఎప్పుడు, ఎంత మేరకు నీటిని విడుదల చేయాలన్నది నీటి లభ్యత, అధికారుల సాంకేతిక సూచనలు, రైతుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదన్నారు. బీఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు, ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలను మానుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి హితవు పలికారు.

**పంచాయతీ భవనానికి శంకుస్థాపన...**

అనంతరం కొత్తపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి నాఖాబందీ.. అనుమానితులపై పోలీసుల నిఘా..

**ఎం ఎస్ సి డి తో అనుమానితుల వేలిముద్రల పరిశీలన...**

**ఆకస్మిక తనిఖీలను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డి.జానకి...**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9 ( వార్త వేదిక సూర్య ): మహబూబ్‌నగర్ పట్టణంలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ప్రజలకు మరింత భద్రత కల్పించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం అర్ధరాత్రి నాఖాబందీ నిర్వహించింది. ఈ తనిఖీలను జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పర్యటించి స్వయంగా పరిశీలించారు. మహబూబ్‌నగర్ వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధుల్లో ఏర్పాటు చేసిన నాఖాబందీ పాయింట్లను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది చేపడుతున్న వాహన తనిఖీలు, అనుమానితుల పరిశీలన, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ముఖ్యంగా వన్‌టౌన్ పరిధిలోని బస్టాండ్, బైపాస్ ప్రాంతం, ప్రధాన రహదారులు, ఇతర కీలక ప్రదేశాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులు, వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని పరిశీలించడంతో పాటు అనుమానిత వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

**సాంకేతిక పరిజ్ఞానంతో నేర నియంత్రణ...**

నాఖాబందీలో భాగంగా అనుమానిత వ్యక్తుల వివరాలను మరింత సమర్థవంతంగా పరిశీలించేందుకు ఎం ఎస్ సి డి (మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ )ను పోలీసులు వినియోగించారు. ఈ పరికరం ద్వారా అనుమానితుల వేలిముద్రలను తీసుకొని వారి వివరాలను పరిశీలించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులను గుర్తించడం, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడం, నేరాలను ముందస్తుగా అరికట్టడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ.. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని అన్నారు. నాఖాబందీ వంటి ప్రత్యేక తనిఖీల ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను గుర్తించి నేరాలను ముందుగానే అరికట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం విధులు నిర్వహించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, టూటౌన్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, రూరల్ సీఐ గాంధీనాయక్, డబ్ల్యూపీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్యతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిజాయితీ గల అధికారిని కోల్పోవడం బాధాకరం..

**రిటైర్డ్ తహసీల్దార్ చెన్నకిష్టన్న..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య ): రెవెన్యూ శాఖలో నిజాయితీ, నిబద్ధతతో పనిచేసిన అధికారి సుంకసారి చంద్రశేఖర్ ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని రిటైర్డ్ తహసీల్దార్ చెన్నకిష్టన్న అన్నారు. ఆదివారం నిర్వహించిన సంతాప కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొని చంద్రశేఖర్‌కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చెన్నకిష్టన్న మాట్లాడుతూ.. చంద్రశేఖర్ రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తూ ప్రజలకు సేవలందించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘం నాయకుడిగా చురుకైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. ఇటీవల పాలమూరు జిల్లాకు సాగునీటి రంగంలో జరుగుతున్న అన్యాయంపై కూడా ప్రజల తరఫున చురుగ్గా పనిచేశారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన చంద్రశేఖర్ సేవలు చిరస్మరణీయమన్నారు. చంద్రశేఖర్‌ను తెలంగాణ ఉద్యమకారుడిగా గుర్తించి, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని వారు డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# భక్తిశ్రద్ధలతో కట్ట మైసమ్మ బోనాలు"



**అమ్మవారి సేవలో మేయర్ గుమ్మల"**

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు..**

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు, భక్తులు..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను మహబూబ్‌నగర్ నగరంలోని 48వ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. డప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలు, మహిళల బోనాల సమర్పణలతో కట్ట మైసమ్మ అమ్మవారి ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

ఈ వేడుకల్లో మహబూబ్‌నగర్ నగర పాలక సంస్థ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ పాల్గొని కట్ట మైసమ్మ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..బోనాల పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చాటిచెప్పే గొప్ప పండుగ అని అన్నారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించుకోవడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.

కట్ట మైసమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుల దరువులు, పోతురాజుల నృత్యాలతో ఉత్సవ వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది.

కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సువర్ణ కిషన్ నాయక్, వార్డు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యా వాలంటీర్లకు రెండో రోజు ప్రత్యేక శిక్షణ




**ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థుల మనస్తత్వంపై అవగాహన..**

**శతశాతం' కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు..**

**విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం"..**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య): మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యా ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న మహబూబ్‌నగర్ ఫస్ట్--శతశాతం' కార్యక్రమంలో భాగంగా విద్యా వాలంటీర్లకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ తరగతులు రెండో రోజు కూడా ఉత్సాహంగా కొనసాగాయి.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తన సొంత నిధులతో చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 100 ప్రభుత్వ పాఠశాలల్లో సేవలందించేందుకు ఎంపికైన విద్యా వాలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. రెండో రోజు నిపుణులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో ఆధునిక బోధనా పద్ధతులు, విద్యార్థులతో సమర్థవంతమైన కమ్యూనికేషన్, పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించే విధానాలపై అవగాహన కల్పించారు.

శిక్షణలో భాగంగా బోధనా నైపుణ్యాలతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకుని వారికి అనుగుణంగా బోధించేలా వాలంటీర్లకు సూచనలు అందించారు.

**వాలంటీర్లకు మోటివేషన్ తరగతులు...**

శిక్షణలో భాగంగా బాసర ట్రిపుల్‌ఐటీలో పనిచేస్తున్న సైకాలజిస్ట్ శ్రీనివాస్ విద్యా వాలంటీర్లకు ప్రత్యేక మోటివేషన్ తరగతులు నిర్వహించారు. విద్యార్థుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడం, ఒత్తిడిని తగ్గించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం వంటి అంశాలపై ఆయన వివరించారు. ఈ సెషన్ వాలంటీర్లలో నూతన ఉత్సాహాన్ని నింపింది.

ఈ శిక్షణ ద్వారా విద్యా వాలంటీర్లు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించగలరని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. 'మహబూబ్‌నగర్ ఫస్ట్' కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడి, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని విద్యావంతులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.

ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్ పర్యవేక్షణలో, వందేమాతరం ఫౌండేషన్ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి సమన్వయంతో కొనసాగుతోంది. శిక్షణలో అతిథి ఉపాధ్యాయులు రజిత (ఎస్ జి టీ ), టంకర పాఠశాల, హిమాబిందు (ఎస్ జి టీ), చౌదర్‌పల్లి పాఠశాల, సురేష్ (ఎస్ జి టీ), సంగాయపల్లి పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంలో అరుదైన సేవా స్ఫూర్తి..

**98 వారాలుగా నిరంతరంగా ఉచిత భోజనం!**

**నవాబుపేట సంతకు వచ్చే వేలాది మందికి ఆత్మీయ ఆతిథ్యం..**

**జేకే కుటుంబ ట్రస్టు సేవలకు ప్రజల ప్రశంసలు..**

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య ): ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు అన్న మాటను ఆచరణలో చూపిస్తూ నవాబుపేట మండల కేంద్రంలో జేకే కుటుంబ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత భోజన కార్యక్రమం విజయవంతంగా 98వ వారంలోకి చేరుకుంది. ప్రతి ఆదివారం సంత (అంగడి) సందర్భంగా నవాబుపేటకు వచ్చే చుట్టుపక్కల గ్రామాలు, తండాల ప్రజలకు ఉచితంగా భోజనం అందిస్తూ ట్రస్టు మానవతా సేవకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.

నవాబుపేట మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు మండలంలోని గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. సుమారు 70 గ్రామాలు, తండాల నుంచి రైతులు, కూలీలు, చిరు వ్యాపారులు, మహిళలు, వృద్ధులు తదితరులు సంతకు చేరుకుంటారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి భోజన సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో జేకే కుటుంబ ట్రస్టు చేపట్టిన ఈ కార్యక్రమం నేడు ఒక నిరంతర సేవా ఉద్యమంగా రూపుదిద్దుకుంది.

**ఆకలి తీర్చడమే లక్ష్యంగా..**

ప్రతి ఆదివారం ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అవసరమైన ప్రతి ఒక్కరికీ భోజనం అందించడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. కులం, మతం, ప్రాంతం, ఆర్థిక స్థితి వంటి తేడాలు లేకుండా సంతకు వచ్చే ప్రజలందరికీ ఆత్మీయంగా భోజనం వడ్డిస్తున్నారు. దీంతో ఈ ఉచిత భోజన కార్యక్రమానికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది.

ఒక వారం.. రెండు వారాలు కాదు.. ఏకంగా 98 వారాలుగా నిరాటంకంగా సేవ కొనసాగించడం పట్ల స్థానికులు, పరిసర గ్రామాల ప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు ఎన్నో కుటుంబాలకు, సంతకు వచ్చే అనేకమంది ప్రజలకు భోజనం అందిస్తూ ట్రస్టు తన సేవా సంకల్పాన్ని చాటుకుంటోంది.

**సేవే లక్ష్యం.. ప్రచారం కాదు...**

జేకే కుటుంబ ట్రస్టు చేపడుతున్న ఈ కార్యక్రమంలో సేవా భావమే



ప్రధానంగా కనిపిస్తోంది. పేదలు, నిరుపేదలు, కూలీలు, రైతులు సంతకు వచ్చినప్పుడు భోజనం కోసం ఇబ్బందులు పడకుండా ఒక పూట కడుపునిండా ఆహారం అందించాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.

సేవా కార్యక్రమాలు ఒక్కరోజుతో ముగిసిపోకుండా నిరంతరం కొనసాగితేనే వాటి ఫలితం సమాజానికి మరింతగా చేరుతుందని నిరూపిస్తూ 98 వారాలుగా ఉచిత భోజన సేవను కొనసాగించడం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.

**ప్రజలకు అండగా జేకే కుటుంబ ట్రస్టు..**

ఈ సందర్భంగా జేకే కుటుంబ ట్రస్టు చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి. నరసింహ చారి మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. సంతకు వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రతి ఆదివారం భోజన వసతి కల్పిస్తున్నామని చెప్పారు.

ప్రజల ఆశీస్సులు, సహకారంతోనే ఈ సేవా కార్యక్రమం 98 వారాలుగా విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**98 వారాలు.. వేలాది మంది ఆశీస్సులు...**

**నవాబుపేట సర్పంచ్ గీతా రాణి సుధాకర్ ఆచారి..**

సేవా కార్యక్రమానికి సంఖ్య కంటే దాని వెనుక ఉన్న మానవత్వమే గొప్పదని చెప్పడానికి జేకే కుటుంబ ట్రస్టు ఉచిత భోజన కార్యక్రమం ఒక ఉదాహరణగా నిలుస్తోంది. ప్రతి ఆదివారం భోజనం స్వీకరించే ప్రజల ముఖాల్లో కనిపించే సంతృప్తి, వారి నుంచి అందే ఆశీస్సులే తమకు నిజమైన ప్రోత్సాహమని ట్రస్టు నిర్వాహకులు నవాబుపేట సర్పంచ్ గీతారాణి సుధాకర్ చారి చెబుతున్నారు. అన్నం పెట్టే చేయి ఎప్పుడూ గొప్పదే.. ఆకలి తీర్చే సేవ మరింత గొప్పది. 98 వారాలుగా కొనసాగుతున్న జేకే కుటుంబ ట్రస్టు ఉచిత భోజన కార్యక్రమం నవాబుపేటలో సేవా స్ఫూర్తికి చిరునామాగా నిలుస్తోంది.

# మహబూబ్‌నగర్



## రోడ్డు ప్రమాద బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్...

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య ): రోడ్డు ప్రమాదంలో గాయపడి మహబూబ్‌నగర్ కేంద్రంలోని నవోదయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవరకద్ర మండలం చిన్నరాజమూర్ గ్రామానికి చెందిన గోవర్ధన్ యాదవ్‌ను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పరామర్శించారు.

ఇటీవల భూత్పూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోవర్ధన్ యాదవ్ తీవ్రంగా గాయపడటంతో కుటుంబ సభ్యులు ఆయనను నవోదయ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ఆదివారం ఆసుపత్రికి చేరుకుని గోవర్ధన్ యాదవ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గోవర్ధన్ యాదవ్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. గోవర్ధన్ యాదవ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట వెంకట్రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

## యన్మన్ గండ్ల పాఠశాలకు పూర్వ విద్యార్థులు, దాతల అండ..

**రూ.2 లక్షలతో పాఠశాల ఆవరణలో సిమెంట్ ఫ్లోరింగ్..**

**విద్యార్థులకు మెరుగైన వాతావరణం...**

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య): ప్రభుత్వ పాఠశాల అంటే కేవలం చదువులు చెప్పే ప్రదేశం మాత్రమే కాదు.. ఒక గ్రామ భవిష్యత్తును తీర్చిదిద్దే వేదిక. అలాంటి పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేసే కృషితో పాటు గ్రామ ప్రజలు, పూర్వ విద్యార్థులు, దాతలు తమ వంతు బాధ్యతగా ముందుకు వస్తే మార్పు ఎంత గొప్పగా ఉంటుందో యన్మన్ గండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల మరోసారి చాటిచెప్పింది.

పాఠశాలలో చదివి జీవితంలో ఎదిగిన వారు తాము విద్యనభ్యసించిన బడి అభివృద్ధికి తిరిగి సహకరించడం అభినందనీయమైన విషయంగా నిలిచింది. పాఠశాల విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో రామానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, యన్మన్ గండ్ల పూర్వ విద్యార్థి రమేష్ చారి, అలాగే కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డి సహకారంతో పాఠశాల ఆవరణలో సుమారు రూ.2 లక్షల వ్యయంతో సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపట్టి పూర్తి చేశారు.

**బడి కోసం.. భవిష్యత్తు కోసం..**

పాఠశాల ఆవరణలో సరైన ఫ్లోరింగ్ లేక విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన దాతలు సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చారు. సిమెంట్ ఫ్లోరింగ్ పనులు పూర్తవడంతో పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా మారింది. విద్యార్థులు ఆడుకోవడానికి, వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనువైన వాతావరణం ఏర్పడింది.

చిన్నపాటి సహాయం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు పెద్ద మార్పును తీసుకురాగలదనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందిస్తోంది. పాఠశాల అభివృద్ధి అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని.. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఈ సేవా కార్యక్రమం నిరూపించింది.

**పూర్వ విద్యార్థుల సేవా స్ఫూర్తి ఆదర్శం...**

తాము చదువుకున్న బడిని మరచిపోకుండా, అక్కడి విద్యార్థుల కోసం సౌకర్యాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులు, దాతలపై గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలిచి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సామాజిక భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

**గ్రామస్తుల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి..**

ఈ అభివృద్ధి కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు సి. అనూష, పాఠశాల చైర్మన్ దర్శన్ గౌడ్,తెలుగు లక్ష్మయ్య, పుల్య బాలయ్య, జమ్ము వహీద్, శేఖర్, రియాజ్, నర్సిములు,సి. రామస్వామి,కేశవులు, అబ్దుల్లా తో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, విద్యాభిమానులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించిన రామానంద చారిటబుల్ ట్రస్ట్, రమేష్ చారి, కామునిపల్లి చంద్రశేఖర్ రెడ్డికి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**ఇది ఆరంభం మాత్రమే..**

ఒక పాఠశాల ఆవరణలో సిమెంట్ ఫ్లోరింగ్ చేయడం ఒక చిన్న అభివృద్ధి పనిగా కనిపించవచ్చు. కానీ దాని వెనుక ఉన్న ఆలోచన మాత్రం ఎంతో గొప్పది."నేను చదివిన బడి.. నా బాధ్యత" అనే భావనతో ప్రతి పూర్వ విద్యార్థి, ప్రతి గ్రామస్తుడు ముందుకు వస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి.

యన్మన్ గండ్లలో ప్రారంభమైన ఈ సేవా స్ఫూర్తి మరిన్ని గ్రామాలకు ఆదర్శంగా మారాలని, పాఠశాలల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. మన ఊరు.. మన బడి.. మన బాధ్యత --- ఇదే యన్మన్ గండ్ల గ్రామం చూపించిన ఆదర్శం.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 9 (వార్త వేదిక సూర్య ): రాజాపూర్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన గుడ్ల శంకరయ్య (54) ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి శంకరయ్య మృతికి సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా నిలిచారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మృతుడి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అభిమన్యు యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని అభిమన్యు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ మండల అధ్యక్షుడు బంగారి సంతోష వెంకటేష్, వార్డు సభ్యుడు గుడ్ల శ్రీశైలం, నాయకులు కాకర్జల యాదగిరి, బుర్ర అనిల్, గుడ్ల గోపాల్, నర్సింగ్ రావు, మలగల నరసింహ, గుడ్ల యాదయ్య, గుడ్ల లక్ష్మయ్య, గుడ్ల గోపీతో పాటు గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**- భువనగిరిలో భారీ ర్యాలీ,**

**యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ**

**పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**





**భువనగిరి టౌన్ ఆగస్ట్ 09, వార్త వేదిక సూర్య**

భువనగిరి యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డోలు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల నడుమ అంబేద్కర్ చౌరస్తా నుంచి గంజి ప్రాంతంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ వరకు యువతతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి సభ నిర్వహించారు. గత వారంరోజులుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ. టీపీసీసీ మీడియా విభాగం అధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నుముక వంటిదని



అన్నారు. రాష్ట్రంలో, దేశంలో ఎక్కడా లేనివిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను వైవిధ్యభరితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. యువతలో ప్రతిభను వెలికితీసేలా క్రికెట్ పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో పాటు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనే సందేశంతో 2కే రన్, శ్రమదానం వంటి కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసిన భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణ, బహుమతుల ప్రదానం, సభ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలిచాయని పేర్కొన్నారు. దేశంలో యువత సంఖ్య అధికంగా ఉందని, యువత తలచుకుంటే ఏదైనా సాధించగలరని నాయకులు అన్నారు. దేశ యువత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వైపు చూస్తోందని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసే లక్ష్యంతో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మంగ ప్రవీణ్‌ను ప్రోత్సహిస్తూ యువజన కాంగ్రెస్‌కు తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జి కైసర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ అవేస్ చిస్తి, సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్. వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎలిమినేటి సురేష్, పుట్ట గిరీష్, జిల్లా నాయకులు ఏడుమెకల మహేష్, బత్తిని వరుణ్, కత్తి సాయిప్రసాద్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్టు సందీప్, భూషపాక శివతేజ, పోత్నక్ సన్నీ, ఎండీ జలీల్, రేగు రమేష్, చిక్కుల వెంకటేష్, ఎల్లంల జంగయ్య, ఎనగండ్ల సుధాకర్, సుర్పంగ చందు, బొల్లెపల్లి వినయ్, భువనగిరి ఉపేందర్ తదితర కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**వలిగొండ :ఆగస్టు 9 ( వార్తా వేదిక సూర్య )**

వలిగొండ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని వరుణ్ గౌడ్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు యువజన కాంగ్రెస్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ, సామాన్యుల గొంతుకగా తన పాత్రను క్రియాశీలకంగా నిర్వహిస్తోందని అన్నారు. యువత రాజకీయాలలో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షుడు మంగ ప్రవీణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు, పీఏసీఎస్ చైర్మన్ గరిసే రవి, జంగారెడ్డి, బత్తిని లింగయ్య, చెరుకు శివయ్య, పలుసం సతీష్, కొండూరు భాస్కర్, సంజీవ రెడ్డి, కాసుల కొండూరు సాయి, లింగస్వామి, సయ్యద్ బాబా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవేందర్, శ్రీశైలం, నవీన్ యాదవ్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు చేగురి బాలు, ప్రధాన కార్యదర్శులు కొంతం నవీన్, బుగ్గ ఉదయ్, చిన్నపాక నరేందర్, మండల అధ్యక్షుడు ప్రవీణ్, పూసుకూరి లింగస్వామి, మారగోని సురేష్, బాలు, శ్రీకాంత్, విన్ను, కృష్ణ, మధు తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# 10న జరిగే జైల్ బరో కార్యక్రమాని విజయవంతం చెయ్యండి



**రామన్నపేట ఆగస్టు 8( వార్తా వేదిక సూర్య ):** సిఐటియు రామన్నపేట మండల కేంద్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గో రిగే సోములు గారు మాట్లాడుతూ నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలి. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా 26వేల వేతనం ప్రభుత్వం అమలుపరచాలి. గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలి. నూతనంగా తీసుకొచ్చిన మోటార్ వెహికల్ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేయాలి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి రాము జిల్లా కమిటీ సభ్యులు అప్పం సురేందర్ వంగల మారయ్య బుడ్డ ప్రసాద్ జంపాల మహేష్ నూనె అంజయ్య పాల్గొన్నారు.

## శంకరమ్మను మర్యాద పూర్వకంగా కలిసిన ప్రవీణ్

**మోత్కూరు, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య ):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యులు బాధ్యతలు చేపట్టిన కాసోజు శంకరమ్మ ను ఆదివారం హైదరాబాద్ హయత్ నగర్ ఆమె నివాసంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు దాసరి ప్రవీణ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతా చారి కుటుంబానికి, తెలంగాణ అమరవీరులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన గౌరవం ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.



## చేనేత దంపతులిద్దరికీ చేయూత పెన్షన్ అందించాలి

**- గుర్రం శ్రీనివాస్ విజ్ఞప్తి**

**ఆత్మకూరు (ఎం),ఆగస్టు 09, (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్ పథకంలో వయసుతో సంబంధం లేకుండా, చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న కళాకారుల దంపతులిద్దరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని పల్లెర్ల చేనేత సహకార సంఘం కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు విన్నవించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రస్తుతం చేనేత కుటుంబాలలో కేవలం భర్తకు మాత్రమే పెన్షన్ ఇచ్చి, భార్యకు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మగ్గం నేసే క్రమంలో భార్యాభర్తలిద్దరూ సమానంగా కష్టపడతారని, రాత్రింబవళ్లు శ్రమించడం వల్ల వారి ఆరోగ్యాలు త్వరగా క్షీణించి రకరకాల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు. ఇద్దరూ ఒకే వృత్తిపై ఆధారపడినప్పుడు కేవలం ఇంటి యజమానికి మాత్రమే పెన్షన్ ఇస్తే కుటుంబ అవసరాలకు సరిపోదని అన్నారు. ప్రస్తుతం చేనేత రంగానికి సరైన గిట్టుబాటు ధర లేక, కుటుంబ పోషణ భారమై నేతకార్మికులు తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పెద్ద మనసు చేసుకుని చేనేత దంపతులిద్దరికీ పెన్షన్ వర్తింపజేస్తే, ఆయా కుటుంబాలకు గొప్ప ఆర్థిక భరోసా లభిస్తుందని కోరారు.

## బిజెపి ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శిగా గోరుపెల్లి మల్లారెడ్డి

**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 09, (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని పల్లెర్ల గ్రామానికి చెందిన గోరుపెల్లి మల్లారెడ్డి బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా మరియు మండల నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోరుపెల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ... మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. మండల నాయకుల సహకారంతో నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అవగాహన కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు.

# నారగుట్ట క్రషర్ అనుమతి రద్దు చేయాలి

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జేఏసీ వినతి**

**భువనగిరి రూరల్ ఆగస్ట్ 09, వార్త వేదిక సూర్య**

భువనగిరి మండలం నారగుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న క్రషర్‌కు ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయాలని కోరుతూ తుక్కాపురం, గౌస్‌నగర్, ఎర్రంబెల్లి, నమాత్‌పల్లి గ్రామాల ప్రజలు, గ్రామాల నాయకులు జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ పుట్ట వీరేష్ యాదవ్, కో–కన్వీనర్ వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. నారగుట్టపై క్రషర్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో తీవ్ర పర్యావరణ కాలుష్యంతో పాటు దుమ్ము, శబ్ద కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే క్రషర్ కార్యకలాపాల కారణంగా వ్యవసాయ భూములకు నష్టం వాటిల్లడంతో పాటు పశువులకు కూడా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నారగుట్టపై క్రషర్‌కు ఇచ్చిన అనుమతిని రద్దు చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. జేఏసీ ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భువనగిరి మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, జేఏసీ కో–కన్వీనర్లు ఎల్లంల వెంకటేష్ యాదవ్, జనగాం సత్తయ్య, పెద్దిటి కొండల్ రెడ్డి, పాక జహంగీర్, గుండెబోయిన దానయ్య, గడ్డల నరేష్ యాదవ్, నల్లమాస రవి గౌడ్, మరి సోమిరెడ్డి, రత్నపురం శ్రీను, ముంతా సతీష్ యాదవ్, రాసాల వెంకటేష్ యాదవ్, కాసాని వెంకటేష్, వల్లపు లింగస్వామి యాదవ్, పడమటి జంగారెడ్డి, రత్నపురం సురేందర్, సిరికొండ శ్రీకాంత్, గొర్ల శ్రీను, పాశం ప్రసాద్, వల్లపు పర్వతాలు, జక్కుల సత్తయ్య, గజ్జి పరమేష్ యాదవ్, నల్లమాస సాయిరాం గౌడ్, గడగొట్ల వెంకటేష్, పిట్టల కిరణ్, రాచకొండ ప్రకాష్, ఏదునూరి సాయికుమార్, గడసందుల వర్ధన్, వల్లపు



నిఖిల్, వల్లపు మని, గుంటి చింటూ, రసాల శివ, రాసాల మని, గుండెబోయిన సంపత్, గోపగాని ప్రశాంత్, కళ్లెం దావీద్, కళ్లెం ఏసు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

**రామన్నపేట ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య)**

రైతులకు 24 గంటల నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయడంతో పాటు లోవోల్టేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. రైతులకు అందించాల్సిన త్రీఫేజ్ విద్యుత్‌ను 24 గంటలకు బదులుగా సుమారు 10 గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లోవోల్టేజీతో మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయి లోవోల్టేజీ కారణంగా వ్యవసాయ బోర్ల వద్ద ఏర్పాటు చేసిన స్టార్టర్లు, మోటార్లు కాలిపోతున్నాయని, దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని లింగయ్య పేర్కొన్నారు.



ఇప్పటికే సాగు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్న రైతులపై విద్యుత్ సమస్యలు మరింత భారాన్ని మోపుతున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతుల సమస్యలను గుర్తించి వ్యవసాయానికి సరిపడా త్రీఫేజ్ విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి నాణ్యమైన విద్యుత్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంధర్నా అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, త్రీఫేజ్ విద్యుత్ సమస్యల పరిష్కారం, లోవోల్టేజీ నివారణ తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు బందెల రాములు, పోషబోయిన మల్లేశం, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు రేఖ యాదయ్య, పున్న వెంకటేశం, ఎండీ అమీర్, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, బద్దుల రమేష్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ .అలాగే మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కోనూరు ముత్తయ్య, కోళ్ల కిషన్, ఆవుల నరేందర్, చిన్నపాక శ్రీనివాస్, బొడ్డు అల్లయ్య, చొప్పరి నరసింహ, తాళ్ల క్రాంతికుమార్, బండ శ్రీనివాస్‌రెడ్డి, మామిళ్ల అశోక్, గంగుల రాఘవరెడ్డి, నక్క నరేందర్, బుర్ర శ్రీశైలం, ఎండీ అజాజ్‌ఖాన్, ఆవుల శ్రీధర్, బొడ్డుపల్లి రాజు, గర్దాస్ కరుణాకర్, వంగాల యాదయ్య, జెల్ల శ్రీను, కందగట్ల శ్రీను, మామిళ్ల కుమార్, మామిడి పద్మారెడ్డి, మేడి కృష్ణ, కోనూరు ఆంజనేయులు, అంతటి మల్లేశం, నీరుడు కల్లూరి నరేష్, సురేష్, గోవు రమేష్, గణేష్, కొమ్మగోని రమేష్, గర్దా శ్రీకాంత్, సంగిశెట్టి శివాజీ, ఎండీ ఆరిఫ్, బిక్షం, ఐలయ్య, పాపయ్య, అంజయ్య, యాదయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 82 || సోమవారం || ఆగస్టు, 10, 2026



# యాదాద్రి భువనగిరి

# యాదాద్రి-భువనగిరి పోలీసుల భారీ ఆపరేషన్

- 54 కోట్ల విలువైన 27 కిలోల మెఫెడ్రోన్ స్వాధీనం

- బీబీనగర్ పోలీసులు -- ఎస్ ఓ టి సంయుక్త ఆపరేషన్‌లో నలుగురు నిందితుల అరెస్ట్





**బీబీనగర్ :జులై 9 ( వార్తావేదిక సూర్య ):** యాదాద్రి-భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలను అరికట్టేందుకు పోలీసులు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో భాగంగా బీబీనగర్ పోలీసులు మరియు ఎస్ ఓ టి యాదాద్రి-భువనగిరి పోలీసులు సంయుక్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 27 కిలోల నిషేధిత మెఫెడ్రోన్ డ్రగ్‌ను, సుమారు రూ.54 కోట్ల విలువైన మాదకద్రవ్యాన్ని స్వాధీనం చేసుకుని, అక్రమ రవాణాకు పాల్పడుతున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు.విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 8 న కొండమడుగు గ్రామ శివారులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, ఎంహెచ్ -49-సి డబ్ల్యూ -1313 నంబర్ గల ఫార్చ్యూనర్ కారును పోలీసులు అడ్డుకుని తనిఖీ చేశారు. వాహనంలో 27 కిలోల మెఫెడ్రోన్‌తో పాటు డ్రగ్ తయారీలో ఉపయోగించే సుమారు 40 కిలోల అసిటోన్ లిక్విడ్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.ఎ1. చేతన్ మధుకర్ మెశ్రామ్, వయస్సు 49 సంవత్సరాలు, నాగ్‌పూర్, మహారాష్ట్ర.పాత్ర: డ్రగ్ తయారీకి ఆర్గనైజర్ మరియు ఆర్థిక సహకారం అందించిన వ్యక్తి.ఎ2. ముజామల్ హక్, వయస్సు 25 సంవత్సరాలు, మారిగావ్, అస్సాం.పాత్ర: డ్రగ్ తయారీలో సహకరించిన వ్యక్తి.ఎ3. ఆకాశ్ అశోక్ గవాండే, వయస్సు 31 సంవత్సరాలు, నాగ్‌పూర్, మహారాష్ట్ర.పాత్ర: డ్రగ్ అక్రమ రవాణాలో సహకరించిన వ్యక్తి.ఎ4. ఉపద్రష్ట రమణ మూర్తి, వయస్సు 65 సంవత్సరాలు, చందానగర్, హైదరాబాద్.పాత్ర: వేటుకూరి ల్యాబ్స్ ఇన్‌చార్జిగా వ్యవహరించిన వ్యక్తి.పరారీలో ఉన్న నిందితులు:ఎ 5. ఎం.డి. అయూబ్ అలీ -- అస్సాంల్యాబ్ ఏర్పాటు, ముడి పదార్థాల సమీకరణ మరియు కెమిస్ట్‌ను ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర.ఎ6. చందా ప్రదీప్ ఠాకూర్ -- నాగ్‌పూర్‌డ్రగ్ పెడ్లర్.ఎ7. గోపాల్ సిర్పట్ పటేలియా -- నాగ్‌పూర్‌డ్రగ్ పెడ్లర్.ఎ8. యేటుకూరి రామరాజు -- వేటుకూరి ల్యాబ్స్ యజమాని, పీర్జాదిగూడ, మేడిపల్లిృబ్ యజమాని.పరారీలో ఉన్న నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.స్వాధీనం చేసుకున్నవి:- 27 కిలోల మెఫెడ్రోన్ -- సుమారు రూ.54 కోట్ల విలువ- 40 కిలోల అసిటోన్ లిక్విడ్- 06 సెల్‌ఫోన్లు ఫార్చ్యూనర్ కారు- వేటుకూరి ల్యాబ్స్‌లోని రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ మరియు ఇతర డ్రగ్ తయారీ పరికరాలుకేసు వివరాలు:నిందితులను విచారించగా, ఈనెల 5 నుంచి 7 వరకు కొండమడుగు గ్రామంలోని వేటుకూరి ల్యాబ్స్‌లో ఇతర సహచరుల సహకారంతో మెఫెడ్రోన్‌ను అక్రమంగా తయారు చేసినట్లు వెల్లడించారు.తయారు చేసిన డ్రగ్‌ను కొండమడుగు నుంచి నాగ్‌పూర్‌కు తరలించి అక్కడ పంపిణీ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు విచారణలో తేలింది.నిందితుల సమాచారం మేరకు పోలీసులు వేటుకూరి ల్యాబ్స్‌కు వెళ్లి తనిఖీ చేయగా, డ్రగ్ తయారీలో ఉపయోగించిన రియాక్టర్, సెంట్రిఫ్యూజ్ తదితర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన అనంతరం కంపెనీని చట్ట ప్రకారం సీజ్ చేయడానికి చర్యలు తీసుకోబడతాయి.ఈ మొత్తం ఆపరేషన్‌ను ఎన్ డి పి ఎస్ చట్టంలోని నిబంధనలను పాటిస్తూ, పంచుల సమక్షంలో మరియు చట్టపరమైన విధానాలను అనుసరిస్తూ నిర్వహించారు.అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ మాట్లాడుతూయాదాద్రి-భువనగిరి జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా మరియు విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారు. యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడటం మనందరి బాధ్యత. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలి. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ ఆపరేషన్ శ్రీ బి. శ్రీనివాస్ నాయుడు, ఎస్ డి పి ఓ --యాదాద్రి డివిజన్, ఇన్‌చార్జ్ భువనగిరి డివిజన్ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగింది. ఆపరేషన్‌లో టి. ప్రవీణ్ బాబు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్ ఓ టి యాదాద్రి-భువనగిరి, ఎం. ప్రభాకర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, శ్రీ ఎస్. కృష్ణయ్య, ఎన్. రమేష్, ఎస్‌ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 09 వార్త వేదిక సూర్య :** భువనగిరి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే, ఎంపీ కు స్థానిక కౌన్సిలర్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో భువనగిరి పార్లమెంట్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. భువనగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చెందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ భువనగిరి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్.వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. పాలకుర్తి అబ్జర్వర్ ప్రమోద్ కుమార్. మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్.కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి నర్సయ్య సేవా సమితి ఆర్థిక సహాయం



**వలిగొండ; ఆగస్టు 9 (వార్తా వేదిక సూర్య ) :**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామంలో బత్తిని అంజమ్మ , మ-రణించారు వారి కుటుంబాన్ని పరామర్శించిన మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి నుండి 5000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల ఆనంద్, తుమ్మల సంతోష్ కుమార్, నల్ల రామచంద్రు,మాజీ సర్పంచ్ పోలేపాక చెన్నయ్య , పసల ఎన్నయ్య తుమ్మల నరసయ్య సేవాసమితి ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సంతోష్, సుంకి ఆనంద్, లోతుకుంట రాములు, ఎర్ర నరసింహ, కళ్లెం రాములు , పెద్ద సంఖ్యలో గౌడ్స్ పాల్గొన్నారు

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సమిష్టిగా కృషి చేయాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి



**మోత్కూరు, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య);** ప్రజా వ్యతిరేక విధాలాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపుని చ్చారు.సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలో అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించాలని పిలుపులో బాగంగా ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్ర ంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో భాజపా అధికారంలో వచ్చిన నాటి నుండి నిత్యవసర వస్తువులను ధరలను తగ్గిస్తామని ,యువతకు ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తానని, విద్యా వైద్య రంగాలను మెరుగుపరుస్తామని, మహిళ రిజర్వేషన్లు తక్షణమే అమలు చేస్తామని అనేక ఆకర్షణ వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి కూడా పరిష్కరించకుండా నిత్యం ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజలను ప్రధాని నరేంద్ర మోడీ నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి రాకముందు ఉన్న ధరలను పోలిస్తే మూడింతలు పెరిగిపోయిందని, 15 రూపాయలకు దొరికే సబ్బులు 45 నుంచి 50 రూపాయలు అమ్ముతున్నారని,వెయ్యి రూపాయలు ఉన్న డీఏపీ బస్తా 2 వేల రూపాయలకు అమ్ముతున్నారని 50 రూపాయలు లోపు ఉన్న డీజిల్ ధర 100 రూపాయలు పైబడి అమ్ముతున్నారని పేర్కొన్నారు. పసిడి ధర విపరీతంగా పెరిగి కొనుగోలు చేయలేని పరిస్థితులలో దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను వెంటనే తగ్గించాలని, యువతకు ఇచ్చిన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నీట్ పేపర్ లీకేజీ బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, నీట్ పరీక్ష వల్ల మరణించిన విద్యార్థుల కుటుంబాలలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించడంతోపాటు ఆయా కుటుంబాలకు, రెండు కోట్ల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని కోరారు. దేశంలో ఎన్నికలు ఈవీఎం మిషన్ల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నారు. దళిత ఆదివాసీలపై ఆకృత్యాలను దాడులను నిలిపివేయాలని, అన్ని వర్గాల ప్రజల మౌలిక వసతులు కల్పించాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ సహాయ కార్యదర్శి పులకరపు మల్లేశం , గీతపనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బుషిపాక నర్సింహ్మ ,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ళ శేఖర్ రెడ్డి చేనేత సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గొలుసుల యాదగిరి, తాడూరు లక్ష్మీ నర్సయ్య ,తాపీ సంఘం పట్టణ కార్యదర్శి ఎండి పాషా, ఏఐటియుసి మండల కార్యదర్శి జంగ నర్సయ్య, బీసీహక్కుల సాధన సమితి మండల కార్యదర్శి పెండెం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులు బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, జంగలింగం కడమంచి సాయి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముషిపట్ల,పాలడుగు,దత్తప్ప గూడెం,అనాజీపురం పాటిమాట్ల గ్రామాలలో ప్రజా ప్రచార చైతన్య యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పారదర్శకతకు పెద్దపీట వేసే సవరణలకు అన్ని వర్గాల ప్రజల మద్దతు

- బాజపా రాష్ట్ర నేత కడియం రామచంద్రయ్య



**మోత్కూరు, ఆగస్టు 09 (వార్త వేదిక సూర్య):** విదేశాల నుంచి వచ్చే నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం పెంచడంతో పాటు దేశ భద్రతకు మరింత భరోసా కల్పించేలా ఎఫ్ .సి.ఆర్ ఏ సవరణలు ఉన్నాయని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య అన్నారు.ఆదివారం మండలంలోని. పాలడుగులో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిధుల పారదర్శకతకు వ్యతిరేకంగా నిలిచే వారికి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన భాజపా పై బాధ్యత ఉందని పేర్కొన్నారు.దేశ భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని,దేశ ప్రయోజనాల కంటే ఏ సంస్థ ప్రయోజనం పెద్దది కాదన్నారు. దేశాన్ని బలహీనపరిచే అనుమానాస్పద నిధుల ప్రవాహానికి అడ్డుకట్ట వేసి, జవాబుదారీతనంతో కూడిన వ్యవస్థను బలోపేతం చేయడమే సవరణల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.విదేశీ నిధుల పేరుతో దేశ ప్రయోజనాలను దెబ్బతీసే శక్తులకు ఇక అవకాశం ఉండకూడదని పారదర్శకతను ప్రశ్నించేవారు ప్రజల ముందు తమ వైఖరిని స్పష్టం చేయాలని"రామచంద్రయ్య డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తోందని తెలిపారు.ఈ సమావేశానికి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం, గుంటి సతీష్, బూత్ అధ్యక్షులు నాయిని ఉపేందర్, ముక్కాముల గణేష్, సింగిరెడ్డి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మోత్కూరులో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**మోత్కూరు, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య):** యూత్ కాంగ్రెస్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎర్రసానిపల్లి సందీప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు అభి శెట్టి కిరణ్ కుమార్ జిల్లా మాజీ కార్యదర్శి కౌన్సిలర్. కారుపోతుల వెంకన్న కాంగ్రెస్ మాజీ మండలం అధ్యక్షులు మెంట నగేష్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య, ఎన్ ఎస్ యు ఐ.మండల నాయకులు బండారు ప్రశాంత్ రెడ్డి, స్థానిక నాయకులు మహమ్మద్ షాకిరుద్దీన్, అవిశెట్టి మధు, బీసు రాహుల్, శ్యాంప్రసాద్ సాజిద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ యువజన సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ఆగస్టు 09 ( వార్త వేదిక సూర్య):** తెలంగాణ గౌడ యువజన సంఘం మండల పూర్తిస్థాయిలో కమిటీని ఎన్నుకున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షులు మొల్కపురి గోవర్ధన్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా బుర్ర సందీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా వేముల సన్నీ గౌడ్, కార్యదర్శిగా గనగాని లింగస్వామి గౌడ్, కోశాధికారిగా ఆకుల ప్రశాంత్ గౌడ్, లతో మరి కొంతమంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**